నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

పేదలందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి
- సంక్షేమ పథకాలు నిరంతరప్రక్రియ
- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



నవతెలంగాణ- హన్వాడ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పెన్షన్లు రైతు భరోసా నాలుగు పథకాలు అర్హులైన వారందరికీ అందిస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని ఇబ్రహీంబాద్‌లో నాలుగు పథకాలను ప్రారంభించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు నియోజకవర్గంలో ఏక్కడ కట్టించారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేసి వారే కట్టుకునేందుకు అవకాశం కల్పించడం జరిగింది అని అన్నారు రేషన్ కార్డులు అందరికీ అందిస్తామని అన్నారు భూమి లేని నిరుపేదలకు 20 రోజులు ఉపాధి హామీల పని భూమిలేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎట12000 అందిస్తామని అన్నారు రైతు భరోసా కింద రెవెన్యూ గ్రామంలో 1380 మంది లబ్ధిదారులకు నేటి నుండే రైతు భరోసా వారి అకౌంట్లో డబ్బులు జమయితాయని అన్నారు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ గ్రామాలలో ఇంతకుముందు అధికారులు ఇంటింటి సర్వే చేసి లబ్ధిదారులను గుర్తించాలని అన్నారు ఎవరికి ఏ పథకం వర్తిస్తుందో అధికారులు గుర్తించారన్నారు.ఎవరైనా రానివారు అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ , జిల్లా మార్కెటింగ్ అనిత మధుసూదన్ రెడ్డి , సీనియర్ నాయకులు సంజు ముదిరాజ్ గూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీఎఫ్‌పిడి నరసింహులు ,తహసీల్దార్ కిష్ట నాయక్ ,ఎంపీడీవో యశోదమ్మ, మండల అధ్యక్షుడు మహేందర్, కృష్ణయ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు పేట సత్యారెడ్డి, ఎర్ర ఆంజనేయులు, సురేందర్ రెడ్డి, స్వరూప రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి నీరటి శ్రీనివాసులు, బెస్త యాదయ్య, జోగు వాసు, కావలి వెంకట్ రాములు, కిష్టయ్య శ్రీనివాసులు, మాసయ్య, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అరులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ



నవతెలంగాణ- బాలానగర్

ప్రజా పాలన సంక్షేమ పథకాల్లో భాగంగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు 4 పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మంజూరు చేశారని అన్నారు.అందులో భాగంగా రాజాపూర్ మండలంలో నా సొంత గ్రామం రంగారెడ్డిగూడలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నా గ్రామానికి దాదాపుగా 101 మంది తదిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు. గత ప్రభుత్వంలో ఓటేస్తే మీకు రేషన్ కార్డు, ఓటేస్తే మీకు ఇండ్లు అని పదేళ్ల మిమ్ములను మోసం చేశారని గుర్తు చేశారు.రంగారెడ్డిగూడ గ్రామం నా సొంత గ్రామం దానిని అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థులు చేయూత

నవతెలంగాణ -నవాబ్ పేట

తాము చదువుకున్న పాఠశాలకు ఏదో సహాయం చేయాలని సదుద్దేశ్యంతో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థుల అయిన టువంటి1990-91 సంవత్సరం విద్యార్థులు కారుకొండ జిల్లా పరిషత్ హై స్కూల్ కు తాగునీటి వసతి కొరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 1990-91 పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం దశరథ్ నాయక్ పూర్వ విద్యార్థులు పుష్పశ్రీ మల్లమ్మ ,నరసింహులు గౌడ్, విక్రమ్ బాలస్వామి, సిద్దోటం వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్ ,మల్లేపల్లి శ్రీనివాస్, రవిశంకర్, రేవల్లి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులందజేత


నవతెలంగాణ- నవాబ్ పేట



మండల పరిధిలోని లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులను ప్రధానం చేయ డానికి లింగంపల్లి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి అయిన గోవిందుగారి జంగయ్య తన సొంత డబ్బులతో బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

క్రిటికల్ కేర్ యూనిట్‌కి శంకుస్థాపన

నవతెలంగాణ- జడ్చర్ల



క్రిటికల్ కేర్ యూనిట్ కి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జడ్చర్ల కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రిలో నూతనంగా నిర్మా ణం చేస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్‌కి మ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి భూమి పూజ చేశారు. జడ్చర్ల వంద పడకల ఆస్పత్రి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత కౌన్సిలర్లు డాక్టర్ లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరణ

నవతెలంగాణ- మహబూబ్ నగర్

రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.ఆదివారం మహబూబ్ నగర్ పట్టణం లోని క్రౌన్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ సమస్యలను ముఖ్యమంత్రి గారికి తెలుసు అన్నారు . మీ సమస్యలు ఏవి ఉన్నా వాటిని మరోసారి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిథున్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ప్రవీణ్ కుమార్, పులిజాల రవికిరణ్, రియాజ్, రామస్వామి, వెంకటేష్, అహ్మద్ అలీ, హైదర్ అలీ, చందు యాదవ్, అన్సారి, తెలుగు ఆంజనేయులు, రఘు యాదవ్, కృష్ణయ్య రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి

నవతెలంగాణ- మిడ్జిల్



అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరామ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలను మండల శాఖ అధికారులతో కలిసి ఆదివారం మండలంలోని దోనూర్ గ్రామంలో ఆమె ప్రారంభించారు.దోనూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు 98 ఇందిరామ్మ ఆత్మీయ భరోసా 20 మంది కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులు 133 రైతు భరోసా 1029 మంది గుర్తించినట్లు తెలిపారు అనంతరం మంజూరైన ఇందిరమ్మ, ఇల్లు రేషన్ కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేష్ తహసీల్దార్ యూపీ రాజు, ఎంపీడీవో గీతాంజలి, వ్యవసాయ అధికారి సిద్ధార్థ, అధికారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడల్లో త్రివర్ణ పతాకం



- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు,అధికారులు,వివిధ పార్టీల నాయకులు



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ప్రజల సహకారంతోటే ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజాపాలన కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలిపారు. ఐ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి,జి.మధు సూదన్ రెడ్డి,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబే దుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత ఎస్‌పి.డి.జానకి, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు,డి.ఆర్. ఓ కె.వి.వి రవికుమార్,ఆయా శాఖల జిల్లా అధికారులు హజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.స్వాతంత్ర్య సమర యోధులను సన్మాని ంచారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. .అటవీ,వ్యవసాయ పశువైద్య,పాఠశాల విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం,మిషన్ భగీరథ, మత్స్య శాఖ,చేనేత జౌళి శాఖ,ట్రాఫిక్ పోలీస్,అగ్నిమాపక శాఖ,పట్టణ పేదరిక నిర్మూలన శాఖ,ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వ్యవసాయం,గృహ నిర్మాణ శాఖ మోడల్ ఇందిరమ్మ ఇండ్లు ట్రాన్స్ కో,అటవీ ఆర్టీసీ, వైద్యారోగ్య శాఖ ఆరోగ్యశ్రీ, రవాణా శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి ,పురపాలక శాఖ 108, 102 అంబు లెన్స్ లు,పోలీస్ శాఖ,అగ్నిమాపక శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ 1098, సఖి కేంద్రం తదితర శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ శకటానికి మొదటి బహుమతి ,పోలీస్ శాఖ శకటానికి ద్వితీయ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ శకటం తృతీయ బహుమతులను దక్కించుకున్నాయి. వ్యవసాయ,అటవీ శాఖ కన్సోలేషన్ బహుమతులు ప్రకటించారు

... చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు.అంతకుముందు క్యాంపు కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

..ఉరువాడ జాతీయ జెండా

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం తో పాటు వార్డులలో గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు విద్యాసంస్థలు స్వచ్ఛంద సంస్థలు వివిధ సేవా సంస్థల దగ్గర త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి జాతీయ వందనం చేశారు.

హన్వాడ :మండలంలో 76వ గణతంత్ర దినోలత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో యశోదమ్మ తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ కృష్ణ నాయక్ పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై వెంకటేష్ జాతీయ జెండా ఎగరవేశారు.

రాజాపూర్ : రాజపూర్ మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జాతీయ జెండాను ఎస్ఐ రవి నాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందిలు హాజరైన వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

మిడ్జిల్ : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పార్టీ కార్యాలయంలో, ప్రభుత్వప్రైవేట్ పాఠశాలలో గణతంత్ర దేశ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట యూపీ రాజు, ఎంపీడీవో కార్యాలయం ఎదుట, గీతాంజలి, పోలీస్ స్టేషన్లో ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు, పశు వైద్య కార్యాలయంలో డాక్టర్ శివరాజ్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నరేష్ నాయక్, రైతు సంఘం ఆధ్వర్యంలో మధు, ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు మహేష్, పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల :సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా భారతదేశ అవతరించిన రోజు జడ్చర్ల కేంద్రంలో వివిధ కార్యకలాపాలలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి .అందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.బాలుర పాఠశాలలో విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు.ఎమ్మెల్యే సొంత నిధులతో విద్యార్థులకు అందిస్తున్న డిజిటల్ స్టడీ మెటీరియల్ ను 10వ తరగతి విద్యార్థులకు అందజేశారు.సందర్భంగా వివిధ కార్యకలాపాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత సంవత్సరం ఇదే బాలుర పాఠశాల వేదికపై నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నా సొంత నిధులతో షు ఇస్తానని చెప్పి అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షు ను అందించడం జరిగిందన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి బూట్లు , స్కూల్ బ్యాగు, వాటర్ బాటిల్ ను అందిస్తానని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడమే నా సంకల్పమని అన్నారు.ఎంతోమంది మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగానే ఈరోజు మనం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలోని 8,9,10వ తరగతి విద్యార్థులకు నా సొంత నిధులతో ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని చెప్పారు.ఈ నెల 28వ తేదిన పోలేపల్లి సెజ్ లోనీ కంపెనీల పారిశ్రామికవేతలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల రూప కల్పన కోసమే ఈ యొక్క సమావేశం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్ప , కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్చర్ల: బీఆర్ఆర్ కళాశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల, జడ్చర్లలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. సుకన్య తదితరులు ఉన్నారు. .

నవాబ్ పేట : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో రాజకీయ పార్టీలు మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ పాఠశాలలలో ప్రైవేట్ పాఠశాలల్లో సంబంధించిన అధికారులు సంబంధించిన పార్టీ అధ్యక్షులు యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో విద్యార్థులు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో జయరాం నాయక్ ,ఎంపీఓ భద్రు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామచంద్రయ్య మార్కెట్ యార్డ్ చైర్మన్ హరి లింగం, ముదిరాజ్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు బీజేపీ అధ్యక్షులు రాజు, టీడీపీ అధ్యక్షులు అంజనేయులు వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, ఏపీఎం జీవరత్నం ఏపీవో జ్యోతి కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ మాధవి మార్కెట్ యార్డ్ కార్యదర్శి రమేష్ కుమార్, గ్రంథాలయంలో వెంకటేష్ యాదవ్ ఎంఈఓ నాగ్య నాయక్ , ఆయా పార్టీల నాయకులు రంగారావు నరసింహ చారి రఘువీరా శర్మ కోట్ల రాజేష్ కొల్లి నర్సింహులు బంక వెంకటయ్య బంక ఆంజనేయులు, పుట్టి ఆంజనేయులు, చిర్ప సత్యం, నీలకంఠ శ్రీనివాస్ యాదవ్, నర్సింహులు, ఆనంద్ ,రాము ,శివ కుమార్ ,తిరుపతయ్య పాల్గొన్నారు.

బాలానగర్ :బాలానగర్ మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల పైన ప్రైవేట్ కార్యాలయాల పైన ఆయా శాఖ యజమానులు ఆదివారం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ పై ఎస్సై తిరుపాలజీ ఆవిష్కరించారు. చివరగా తహసీల్దార్ కార్యాలయం పై తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. గ్రామపంచాయతీపై కార్యదర్శి జగన్ నాయక్. ప్రభుత్వ వైద్యశాలపై రఘురాం అధికారి ఆవిష్కరించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంపై చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. మండల వ్యవసాయ శాఖ కార్యాలయం పై అధికారి సుజాత. మండల మహిళా సమాఖ్య కార్యాలయం పై ఏపిఎం నాగరాజు. మండల అభివృద్ధి కార్యాలయం పై ఎంపీడీవో అనిల్ కుమార్ రెడ్డి. శాఖ గ్రంథాలయం పై అధికారి లలిత, తహసీల్దార్ కార్యాలయం పై తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు.. వివిధ ప్రైవేట్ కార్యాలయాలపై ఆయా సంస్థలకు చెందిన జర్నల్ మేనేజర్లు ఆవిష్కరించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్. కేసర్ వెంకట్ రెడ్డి. వెంకటేశ్వర రెడ్డి.. మార్కెట్ కమిటీ చైర్మన్ అశ్విని. మాజీ ఎంపీపీ వీ యాదగిరి గౌడ్, టిఆర్ఎస్ పార్టీకి చెందిన జగన్ నాయక్, వెంకట్ నాయక్, గుడిసెల యాదయ్య. సింగల్ విండో వాయిస్ చైర్మన్ ప్రతాప్..ఉప తాసిల్దార్ లిఖిత రెడ్డి. రాజశేఖర్ రెడ్డి. వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

















జాతీయ జెండాకు అవమానం

- సగానికి జారిపడ్డ జాతీయ జెండా.

నవతెలంగాణ-నవాబ్‌పేట



నవాబ్‌పేట మండల పరిధిలోని కొండాపురం గ్రామ చౌరస్తాలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద జాతీయ జెండాకు అవమానం జరిగింది. జెండా నిర్వాహకులు జెండా ఏర్పాటుచేసిన కొద్ది గంటల్లోనే సగానికి జారిపడ్డది స్థానికులు గమనించి నిర్వాహకులకు పిలిపించి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారని మందలించడంతో వెంటనే సరిదిద్ది తిరిగి యదా స్థానానికి చేర్చారు. ఈ విధంగా జెండాపై నిర్లక్ష్యం వ్యవహరించిన నిర్వాహకులకపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు

స్వాతంత్ర సమరయోధుడు రంగారావుకు సన్మానం

నవతెలంగాణ -నవాబ్ పేట



స్వాతంత్ర సమరయోధుడు నవ పేట కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు రంగారావు ను మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా గౌరవప్రదంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడిన గౌరవించడం వారిని గౌరవించాలన్నారు. ప్రతి భారతదేశ పౌరుల బాధ్యత అని కొనియాడారు ఇంతటి మహనీయులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో జయరాములు, వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ ,డిప్యూటీ తహసీల్దార్ గాయత్రి సూపరిండెంట్ గాయత్రి, గిర్దవార్లు కిరణ్ కుమార్ ,ప్రవీణ్ కుమార్ ,సీసీ రాము, రామాంజనేయులు, గోపాల్ గౌడ్, మార్కెట్ చైర్మన్ హరి లింగం, ముదిరాజ్ ,ఏపీవో జ్యోతి, ఏపిఎం జీవరత్నం బంగ్లా రవి, తులసి, రామ్ నాయక్ నీలకంఠం, చిర్పసత్యం, ఆనంద్ ,రాము, నర్సింలు, పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ- నవాబ్ పేట



.నవాబ్ పేట్ మండలంలోని దేపల్లె గ్రామంలో ప్రజాపాలన పథకాల మంజూరు పత్రాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన-గ్రామసభలో భాగంగా నవాబ్ పేట్ మండలంలోని దేపల్లె గ్రామంలో ప్రజాపాలన పథకాల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.పేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.అర్హులైన ప్రతి పేదవారికి ప్రజాపాలన సంక్షేమ పథకాలు అందించే దిశగా మా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు.మం డల ప్రత్యేక అధికారి శంకరా చారి తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో జయరాం డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ వైస్ చైర్మన్ తులసి రాం నాయక్ వెంకటేష్ గౌడ్ వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ వాసు యాదవ్ ఏపీఓ జ్యోతి ,ఎఈఓ. జగన్ మోహన్ రెడ్డి, రఘువీరా, శర్మ ,కోట్ల రాజేష్ ,రమేష్ గౌడ్, శ్రీహరి, ప్రేమ్ చంద్, నీలకంఠం, రాజశేఖర్, బంక ఆంజనేయులు, కొల్లి నర్సింహులు, బంక వెంకటయ్య ,పద్మమ్మ, సత్యం, దేవని, ఆనంద్, అంబదాస్ నాయక్ ,రాము గిర్దావార్ ,కిరణ్ కుమార్ ఉన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
సోమవారం | జనవరి 27. 2025 | www.navatelangana.com

పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు

• రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లల చిన్నారెడ్డి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

పారదర్శకంగా పార్టీలకు అతీతంగా నిజమైన అర్హులకు పథకాల లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లల చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగశానిపల్లి గ్రామంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు వారితో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలను ప్రారంభించారు. గ్రామ సభల ద్వారా ఆమోదం పొందినటువంటి లబ్ధిదారులకు పథకాల మంజూరి పత్రాలను వారు అందజేశారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ నిజమైన అర్హులకు పథకాల లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి పథకాలకు అర్హుల జాబితా సిద్ధం చేసి వారికి పథకాల లబ్ధి చేకూరుస్తుందని ఆయన అన్నారు ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే దరఖాస్తులు చేసుకోవచ్చని పథకాల అమలు నిరంతర ప్రక్రియని ఆయన అన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారికి పథకాల లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తుందని ఆయన అన్నారు ఇది నిరంతర ప్రక్రియ అని, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే మళ్ళీ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు,ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ఘనంగా పురపాలక సంఘం వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ఆదివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ పురపాలక సంఘం పాలకవర్గం కాలపరిమితి పూర్తి కావడంతో ఆదివారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలలో మునిసిపల్ తో ఉన్నటువంటి సంబంధాన్ని ఒక్కొక్కరు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. పాలన కాలంలో కొంత కరోన వచ్చి అంతరాయం ఏర్పడిన సాధ్యమైనంతవరకు అభివృద్ధికి కృషి చేసినామని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా ఆత్మకూరు పట్టణంలో రోడ్డు విస్తరణ ఎవరు చేయలేక పోయారని, సాహసమైన పని, ఇటీ పని ప్రారంభంలో కొన్ని విమర్శలు ఎదుర్కొన్న ,విస్తరణ పూర్తి చేశామని చెప్పారు. అదేవిధంగా పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. మరికొన్ని ఇంకా మిగిలి ఉన్నాయని వాటి వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కమిషనర్ శశిధర్, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, పుర ప్రముఖులు, తదితరులు సెలవులు తో సన్మానం చేసి జ్ఞాపికలను బహుకరించారు.

స్టడీ మెటీరియల్స్ ను పంపిణీ



నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు పదవ తరగతి పాఠాలు సులభంగా అర్థమయ్యేలా 2వ,3వ,యానిమేషన్స్, క్యూఆర్ కోడ్ కలిగిన స్టడీ మెటీరియల్ ను విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేసిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ డా.వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గీతా సెల్ రాష్ట్ర అధ్యక్షులు కె నాగరాజ్ గౌడ్, స్థానిక మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ మండలాల అధ్యక్షులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన సన్మానం



నవతెలంగాణ పెబ్బేరు

తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేర్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇటీవలె జాతీయ స్థాయిలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో లో జరిగిన క్రికెట్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని పొందింది. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా క్రికెట్ జట్టు కెప్టెన్ చరణ్, జట్టు సభ్యులకు ట్రోఫీలను బహుకరించడం జరిగింది. క్రికెట్ జట్టు మేనేజర్ కమలాకర్ ,కోచ్ లు మనోహర్,శంకర్ లను ప్రిన్సిపాల్ డా.తూర్పింటి.నరేశ్ కుమార్ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ఛైర్మన్ అక్కల జ్యోతి అధ్యాపక బృందం ఘనంగా సన్మానించి అభినందించారు.

విద్యార్థులకు ప్యాడ్లు, ఇంగ్లీష్ నిఘంటువు పుస్తకాలందజేత

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని తూముకుంట గ్రామానికి చెందిన సారంగ బాలస్వామి రిటైర్డ్ ఉపాధ్యాయుడు జ్ఞాపకార్థంగా వారి కుమారులు సారంగా శ్రీనివాసులు, సారంగ జయప్రకాష్ గ్రామంలోని జడ్.పి.హెచ్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడులు, ఇంగ్లీష్ నిఘంటువు పుస్తకాలను గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వితరణ చేశారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన సబ్ రిజిస్టర్ జెట్టి సురేందర్ సహకారంతో విద్యార్థులకు 45 వేల రూపాయల వెచ్చించి ఏర్పాటుచేసిన ఆక్వా మినరల్ వాటర్ ప్లాంట్ ను బలరాం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో తూముకుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు వీపనగండ్ల ఉన్నత పాఠశాల జిహెచ్ఎం భాను కుమార్ , పాఠశాల శ్రీనివాసులు ,మహేష్ ,మహిపాల్ శ్రీనివాసులు, శంకర్ ప్రసాద్, నాయుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

నవతెలంగాణ వీపనగండ్ల



విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సంగినేనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఆర్ మౌలాలి ఎంపిటిసిల ఫోరం సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ అన్నారు మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ వారు చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శేఖర్ రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం

నవతెలంగాణ - మదనాపురం





మందనాపురం మండల ఎస్సై కర్నె శేఖర్ రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఎస్పీ గిరిధర్,వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఉత్తమ పురస్కారాన్ని అందించి అభినందించారు.అదేవిధంగా స్థానిక పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న విలియంకు అతి ఉత్కృష్ట సేవలో భాగంగా బ్యాడ్జిని ఏర్పాటు చేసి విలియం సేవలను కొనియాడారు.ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న ఎస్ఐ శేఖర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ విలియం పట్ల మండ లంలోని అధికారులు,నాయకులు హర్షం వ్యక్తపరిచారు.

నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభం

• ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్

నవతెలంగాణ వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి నాలుగు సంక్షేమ పథకాలను వనపర్తి మండలంలోని అప్పాయపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలసి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రైతు భరోసా, పథకాలను గ్రామసభలో ప్రారంభించారు. ప్రారంభానికి ముందు గ్రామ ప్రజలందరికీ సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని వీడియో ద్వారా వినిపించారు. అనంతరం పథకాలకు ఎంపికైనటువంటి లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు క్యారంటీలను పార్టీలకతీతంగా, అత్యంత పారదర్శకంగా నిజమైన ప్రతి లబ్ధిదారునికి పథకం ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు బస్సులు ఉచిత ప్రయాణం, ఐదు లక్షల ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచడం జరిగిందని, తద్వారా మరో రెండు గ్యారెంటీలు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరిగిందని, రెండు లక్షల రైతు రుణమాఫీని ఒకేసారి 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈరోజు నాలుగు సంక్షేమ పథకాలను ఇందిరమ్మ ఇల్లు ,భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సంవత్సరానికి 10,000 నుండి 12,000 రూపాయలకు పెంచిన రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ పథకాలు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకే అందే విధంగా గ్రామసభలు పెట్టి ప్రజల ఆమోదంతో అర్హులకే లబ్ధి చేకూరుస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ. పారదర్శకంగా అర్హులైనటువంటి లబ్దిదారులందరికీ సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. అందులో భాగంగానే ఈరోజు చరిత్రలో ఎప్పుడు లేని విధంగా నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రారంభిస్తున్నామని అన్నారు, జనవరి 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి పథకాలకు అర్హుల జాబితా సిద్ధం చేయడం జరిగిందని అర్హులైన లబ్ధిదారులందరికీ నాలుగు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుస్తూన్నామని ఆయన అన్నారు.కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, వనపర్తి తాసిల్దార్ రమేష్ రెడ్డి, గోపాల్పేట తహసీల్దార్ తిలక్ రెడ్డి, ఎంపీడీవోలు, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


వనపర్తి రూరల్‌లో..

ఆత్మకూరు : అమరచింత మండలం చింత రెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ సమ్మేళనం రైతు భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు మొదలగు పథకాలలో అర్హులైన వారికి మంజూరు పత్రాలు ఇచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని ,ఒకటి ఒకటిగా అమలు చేసుకుంటూ ముందుకు పోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీతా సంఘం అధ్యక్షులు కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అయుబ్ ఖాన్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అమరచింత పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, అమరచింత కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

"ఆత్మకూరు మండలంలో... మండలంలోని దేవరపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు 157, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 14, రైతు బీమా దరఖాస్తులు 448 కి, రేషన్ కార్డులో లో 63 కార్డులకు ఆమోగయోగ్యంగా ధ్రువపత్రాలు ఇచ్చినట్లు మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అర్హులైన వారికి కొందరికి మంజూరు పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ షేక్ చాంద్ పాషా, మండల ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి, ఎస్ఐ నరేందర్ ,సిఐ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్, తులసిరాజు, దేవరపల్లి పాల్గొన్నారు.

మదనాపురం :తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మదనాపురం మండలంలోని దంతనూరు గ్రామంలో ఆదివారం అర్హులైన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ గత పది ఏళ్ల పరిపాలనలో పాలన ను భ్రష్టు పట్టించి పథకాల అమలను నిర్వీర్యపాలు చేసింద"న్నారు. చెప్పుకోవడానికి అన్నట్టుగా బిఆర్ఎస్ నాయకులు ఆడిందే ఆటగా ప్రభుత్వ పథకాలను వారికి ఉపయోగించుకొని అసలైన నిరుపేదలను బజారు పాలు చేసిందని మండిపడ్డారు.ఎంతోమందికి ఇండ్లు లేక బాధపడుతుంటే పబ్బం గడుపుకున్న బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేక పోయిందని విమర్శలు గుప్పించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్,వైస్ చైర్మన్ కాగితాల తిరుపతిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున్,తహసిల్దార్ అబ్రహం లింకన్,ఎంపీడీవో ప్రసన్నకుమారి,ఏఓ గాయత్రి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జల నాగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, ప్రధాన కార్యదర్శి జగదీష్, దంతనూరు గ్రామ అధ్యక్షులు ఉప్పరి వెంకటన్న, కురుమూర్తి దేవస్థాన మాజీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనుద్దీన్, కురుమూర్తిరాయ లిఫ్ట్ ప్రెసిడెంట్ రాజ వర్ధన్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,మార్కెట్ డైరెక్టర్లు, యువకులు,మహిళలు, దంతనూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాన్‌గల్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా డిఆర్‌డిఓ పాన్గల్ మండల ప్రత్యేక అధికారి ఉమాదేవి ప్రారంభించి లబ్దిదారులకు పోస్టేడింగ్ అందజేశారు. పానగల్ మండలం మాధవ్ రావు పల్లి గ్రామంలో ఆదివారం ప్రభుత్వం నిర్వహిం చిన నాలుగు అంశాలపై జరిగిన కార్యక్రమాన్ని వనపర్తి డిఆర్‌డిఓ పానగల్ మండల ప్రత్యేక అధికారి ఉమాదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో పాన్గల్ ఎంపీడీవో గోవిందరావు పాన్గల్ తహసీల్దార్, ఏపీవో కురుమయ్య ఉపాధి సిబ్బంది రెవెన్యూ అధికారులు ఇతరులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో..


మదనాపురంలో..


పాన్‌గల్‌లో..

ఘనంగా గణతంత్ర వేడుకలు





నవతెలంగాణ- వనపర్తిరూరల్

జిల్లాలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుస్తూ, పారదర్శకమైన ప్రజాపాలనను అందించి వారి ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఆదివారం నాడు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పథకాన్ని ఎగరవేసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై ఆయన మాట్లాడారు, అనంతరం స్వతంత్ర సమరయోధురాలు సీతమ్మను శాలువాతో ఘనంగా సత్కరించారు. వేదికపై జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ , అదనపు కలెక్టర్ రెవిన్యూ జి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి వివిధ పాఠశాలల విద్యార్థుల దేశభక్తి నృత్యాలు, సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న బాలబాలికలకు నా ఆశీస్సులు అందిస్తున్నానని ఆయన ప్రసంగం ద్వారా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ,ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల:మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో గ్రామపంచాయతీ, పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయ దగ్గర అధికారులు ఉపాధ్యాయులు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎంపీడీప కార్యాలయం దగ్గర ఎంపీడీవో శ్రీనివాసరావు, వ్యవసాయ కార్యాలయం దగ్గర ఏవో దాకేశ్వర్ గౌడ్, పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్ఐ రాణి, మండల సమైక్య భవనం దగ్గర అధ్యక్షురాలు శాంతమ్మ, ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర డాక్టర్, గ్రామపంచాయతీ కార్యాలయం పంచాయతీ కార్యదర్శులు దగ్గర పాఠశాలల దగ్గర ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలు ఎగరవేశారు.

మదనాపురం : మదనాపురం మండలం కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం నాడు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అబ్రహం లింకన్,ఎంపీడీవో ప్రసన్న కుమారి, డాక్టర్ భవాని రెడ్డి,ఏవో గాయత్రి, మార్కెట్ సెక్రటరీ సరోజ,లైబ్రరీయన్ లక్ష్మయ్య వారి కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్,వైస్ చైర్మన్ కాగితాల తిరుపతిరెడ్డి, మాజీ చైర్మన్ వెంకటనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ సర్పంచ్ రామ్ నారాయణ,మాజీ ఎంపిటిసి నాగన్న యాదవ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, ఆయా పార్టీల నాయకులు,యువకులు, అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెబ్బేరు : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పెబ్బేరు పురపాలక కేంద్రంతో పాటు శ్రీరంగాపురం మండలం పెబ్బేరు మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాడవాడల జాతీయ జెండా రెపరెపలాడింది. పెబ్బేరు పోలీస్‌స్టేషన్లో ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, మున్సిపాలిటీలో కమిషనర్ గణేష్ బాబు, మార్కెట్ యార్డులో చైర్ పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి, సింగల్ విండోలో చైర్మన్ గౌని కోదండరామిరెడ్డి, ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు బాలవర్ధన్, గ్రంథాలయంలో జ్యోతి, కిష్టారెడ్డి పేట ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లక్ష్మి జాతీయ జెండాలను ఎగురవేశారు. ఉమ్మడి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు ప్రభుత్వ పాఠశాలల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రె స్వామి, కౌన్సిలర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు, కోఆప్షన్ సభ్యులు ఎండి ముస్తాక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : కొత్తకోట మండలం కేంద్రంలోని ఉషోదయ టాలెంట్ స్కూల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎండి ఉస్మాన్ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉషోదయ టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థి, విద్యార్థినీలు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

చిన్నంబావి : ఉమ్మడి మండల లోని చిన్నంబావి మండల కేంద్రంతో పాటు కొప్పునూరు పెద్ద మారు చిన్నమారు పలు గ్రామాలలో చిన్నంబావి మండల కేంద్రంలో కేడిఆర్, వివేకానంద పాఠశాలలో విద్యార్థులు ప్రజలు అధికారులు ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఇక్బాల్, ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీడీవో రమణారావు కొప్పునూరు సింగిల్ విండో కార్యాలయం దగ్గర సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి ఆయా కార్యాలయ దగ్గర అధికారులు జెండా ఎగరేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, క కొప్పునూరు సింగిల్ విండో కార్యదర్శి నాగరాజు డైరెక్టర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు, అమరచింత పట్టణ గ్రామాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో మండల తహసీల్దార్ కార్యాలయం నందు ఎంఆర్ఓ షేక్ చాంద్ పాషా, ఎంపీడీవో కార్యాలయం నందు శ్రీరామ్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయం నందు శశిధర్, ఆసుపత్రి నందు హరి నారాయణ, పోలీస్ స్టేషన్ నందు ఎస్సై నరేందర్, సీఐ కార్యాలయం నందు శివకుమార్, గ్రామాలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు.

టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో
మువ్వన్నెల జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ వనపర్తి రూరల్

76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ మువ్వన్నెల పతాకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షుడు బి లక్ష్మయ్య ,గొర్ల కాపరుల సంఘం మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ ,కంచరవి, పెండెం నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీం తదితరులు ఉన్నారు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో
జెండా ఆవిష్కరించిన వనపర్తి ఎమ్మెల్యే ..

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తోడి మేఘారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వనపర్తి నియోజకవర్గం లో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఎల్లవేళల కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం నంది హిల్స్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు విజయ చందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ తదితరులు ఉన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో
ఘనంగా గణతంత్ర దినోత్సవం

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సాయిధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. పోలీసు అధికారులకు సిబ్బందికి జిల్లా ప్రజలందరికీ 76వ గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సాయుధతల అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయ ఏవో సునందన, వనపర్తి సిఐ కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీసు కార్యాలయ సిబ్బంది, ఏ ఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ సేవా పథకాలను అందజేశారు

ఉప తహసీల్దార్ లక్ష్మీకాంతకు ఉత్తమ సేవ పురస్కారం



నవతెలంగాణ పెబ్బేరు

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే ప్రజల ఆదర అభిమానాన్ని పొందిన మండల తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీకాంత్ కు ఉత్తమ పురస్కారం లభించింది. అత్యుత్తమ పనితీరును గుర్తించి 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, వనపర్తి జిల్లా పరిపాలన అధికారి ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉద్యోగి గా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. తమ విధులలో నిరంతరం అంకితభావంతో మునుముందు కూడా పనిచేసే మరిన్ని ప్రశంస పత్రాలు అందుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ రహదారులను బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 40 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినందుకుగాను వనపర్తి శాసనసభ్యులు తుడిమెగా రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్క, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పల్లె రహదారులు నిర్వీర్యం అయిపోయాయని దేశ ప్రగతికి పల్లెలు పట్టు కొమ్మలని ఆయన అన్నారు. గత నాయకులు వారి సొంత లాభం చూసుకున్నారు తప్ప పల్లెలను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు నేటి ఇందిరామ రాజ్యంలో ప్రతి పల్లెకు పక్క రోడ్డు నిర్మించి పల్లె ప్రజల రవాణా సౌకర్యం కావలసినటువంటి అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఆయన అన్నారు.

రేషన్ కార్డుల మంజూరు పత్రాలు పంపిణీ

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని సంపత్ రావు పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు ఇందిర ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుబంధు మంజూరు పత్రాలను ఆర్డీవో సుబ్రహ్మణ్యం లబ్ధి దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి ,ఎంపీడీవో శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేస్తాం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ - కల్వకుర్తి టౌన్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని త్వరలోనే చేపడతామని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 99 వ సర్వే నెంబర్లు నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టినప్పటికీ పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్ల లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు.

- వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే..

కల్వకుర్తి వ్యవసాయం మార్కెట్ ను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించారు. మార్కెట్‌కు వేరుశనగ అధిక మొత్తంలో రావడంతో ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేరుశనగ పంట దిగుబడి, గిట్టుబాటు ధర తదితర అంశాలను సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని అన్నారు. వ్యవసాయం మార్కెట్లో మధ్య దళారీల ప్రమేయం లేకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట మార్కెట్ చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రమాకాంత్ రెడ్డి, ఎజాస్, తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ కౌన్సిలర్‌కు సన్మానం

నవతెలంగాణ - కల్వకుర్తి

స్థానిక మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల పదవి కాలం ముగిసిపోవడంతో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. గోరేటి శ్రీనివాసులు, ఎజాస్, లక్ష్మీ చిన్న రాంరెడ్డి, తదితరులకు ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఐదేళ్లపాటు కౌన్సిలర్ గా కొనసాగి వార్డుల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాసరెడ్డి, రమాకాంత్ రెడ్డి, శానవాజ్ ఖాన్, ముఖ్య నాయకులు ఉన్నారు.

ఎలక్ట్రిసి నాయకులపై ఆరోపణలు సరికాదు

- 1104 ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ సబ్ డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్

నవతెలంగాణ - వెల్దండ

1104 ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ పై 327 యూనియన్ నాయకుల ఆరోపణలు సరికావని 1104 ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ సబ్ డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఆదివారం వెల్దండ సబ్ స్టేషన్ ఎదుట 1104 యునియన్ ఎలక్ట్రిసిటీ కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ 1104 యూనియన్ ఎలక్ట్రిసిటీ కార్మికులు రాఘవేందర్ గౌడ్ విధులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించిన 327 యూనియన్ నాయకులను మా కార్మికున్ని ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తారని అడిగిన 104 యూనియన్ నాయకులు పై నిరాధారమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు ఎంత వరకు సమంజసం అన్నారు. మా యూనియన్ కార్మికుని విధులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించిన యూనియన్ 327 నాయకులపై సోకపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి సంఘటనలు ఉన్నరావతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ లైన్ ఇన్స్పెక్టర్ లష్కర్, యాదయ్య, శ్రీనివాస్, జైఎల్ ఎం రామకృష్ణ ఏ ఎల్ ఎం సాంబశివుడు సిబ్బంది రవి , నరేష్, గిరి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - తాడూరు

మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పాప గల పరశురాములు, ఉపాధ్యక్షులుగా బంగారోళ్ల చంద్రయ్య, అధికార ప్రతినిధిగా ఎర్రోళ్ల మహేష్, ప్రధాన కార్యదర్శిగా పోషకాల కృష్ణకుమార్, ప్రచార కార్యదర్శిగా గడ్డం రాకేష్, కార్యదర్శిగా గడ్డం ఆంజనేయులు, వినోద్‌కుమార్, సభ్యులుగా గడ్డం కృష్ణ, తాళ్లపల్లి బాలరాజు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రల రాజు, మేధాని పేట శేఖర్, భీమయ్య, గడ్డం ఆంజనేయులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా వితరణ



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలోని ప్రాథమిక ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గతంలో పాఠశాలలో పనిచేసే ప్రమోషన్ పై వెళ్లిన ఉపాధ్యాయుడు రాచూరి మహేష్ ప్రమోషన్ తో వెళ్లిన ఆయన తీపి గుర్తుగా పాఠశాలకు 12 వేల విలువగల బీరువాను ఆదివారం పాఠశాలకు వితరణ చేశారు. అలాగే కొత్తగా వచ్చిన టీచర్లను, గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ను మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ గ్రామ యువకులు, గ్రామ పెద్దలు వారిని శాలవాతో సన్మానించారు. తాను చదువు చెప్పిన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా బీరువాను అందించినందుకు గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మొట్టే శేఖర్, రవీందర్ రెడ్డి,మాజీ వార్డ్ మెంబెర్స్ మొట్టే కుర్మయ్య, మొట్టే సుధాకర్, గ్రామ పెద్దలు బొల్లె ఈశ్వరయ్య, కొమ్మారి కృష్ణా రెడ్డి, సూర్య చంద్రా రెడ్డి, సి.రాజు, డి.దస్తగిరి, వడ్డే రాంచంద్రయ్య, కుమార వెంకటయ్య కాళ్ళలింగస్వామి, డి.శేఖర్, యువకులు బండి ఈశ్వర్, దార బాల్‌రాజు, కుర్మయ్య, ఎం.మల్లేష్, చిలుక విష్ణు, సలీకరపేట కుర్మయ్య, కుమార మల్లేష్, వీరభద్రయ్య, గణేష్ బాబు, గ్రామ అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ జాతికి దక్కిన గౌరవం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు కేంద్ర అత్యున్నత పద్మశ్రీ అవార్డు దక్కడం యావత్ మాదిగ జాతికి గౌరవమని దళిత నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వివిధ పార్టీకి చెందిన దళిత నాయకులు హర్షం వ్యక్తం చేసి మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. పలువురు మాట్లాడుతూ ఒకవైపు ఎస్సీ వర్గీకరణ ప్రధాన ఏజండగా ఉద్యమిస్తూ దివ్యాంగులకు వితంతువులకు గుండె జబ్బుల పిల్లలకు ఉచిత ఆపరేషన్ కొరకు ఆరోగ్య శ్రీ పథకం అమలు వంటి అనేక సామాజిక ఉద్యమాలకు నాంది పలికారన్నారు.. మాదిగ దండోరా ఉద్యమంతో మందకృష్ణ అనాతి కాలంలో మాదిగలకు ఆత్మగౌరవం ప్రతికగా నిల్చారని కొనియాడారు. కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు జోగు ప్రదీప్ శ్రీనివాస్ బహదూర్, కొత్త వెంకటేష్, కొమ్ము మన్యం, దానం బాలరాజు, షేక్ ముబారక్, సురేందర్, గోపికృష్ణ, కాళ్ళ రాజు, బాలస్వామి, అయూబ్ ఖాన్, ఇబ్రహీం, రమాకాంత్, జంగయ్య, సుధీర్ పాల్గొన్నారు.

తాడూర్ : ఎస్సీ వర్గీకరణ మాదిగల హక్కు కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో లక్ష డబ్బులు వేల గొంతుకల మహాసభను జయప్రదం చేయాలని సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి బీఎంపీ పార్లమెంట్ ఇన్చార్జ్ గడ్డం విజయ్, మాజీ సర్పంచ్ గడ్డం మాసన్న మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి సుదీర్ఘమైన పోరాటంలో సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలమని రాష్ట్రాలకు అప్పగించిందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కంటే ముందు ఎస్సీ వర్గీకరణను తెలంగాణలో అమలు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. అంతే వేగవంతంగా ఈ పార్లమెంటు సమావేశాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. అదేవిధంగా ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించిన లక్ష డబ్బులు వేల గొంతుకల కార్యక్రమాన్ని మాదిగ ముద్దుబిడ్డలు అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతి ఒక వ్యక్తి ఒక డప్పు తీసుకొని రావాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ సీనియర్ నాయకులు మీసాల దేవయ్య, బంగరోల్ల, నిరంజన్ మహేందర్, చంద్రయ్య రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్‌రెడ్డి



నవతెలంగాణ - బిజినేపల్లి

ఆలయ అభివృద్ధి అన్ని విదాల కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని పాలెంలోని వెంకన్న స్వామి ఆలయ ప్రాంగణంలో హెచ్ఎస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపిని ఆర్థిక సాయంతో నిర్మించిన భక్తుల వసతి గదులను. ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు వసతి కల్పించేందుకు అధునిక వసతులతో నూతన గదులను నిర్మించడం హర్షనీయమన్నారు. ఆలయంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల పూర్తికి అవసరమైన నిధులు సమకూర్చి మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు పాత్ర చేపడుతానని అన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రామానుజచార్యులు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవో సీహెచ్ రంగారావు, కాంగ్రెస్ నాయకులు గోవిందు రామకృష్ణ, చికొంద్ర రాములు, జయకృష్ణ, అంజనేయులు, నరేందర్ గౌడ్, శేఖర్, శ్రీకాంత్, వెంకట్, నగేష్, మాజీ సైనికుడు వెంకటయ్య తదితరులు ఉన్నారు.

పైరవీలకు ఏలాంటి ఆస్కారం లేదు : మంత్రి

- నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-కోడేరు

నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల పరిధిలోని పసుపుల గ్రామంలో పండుగ వాతావరణంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సంక్షేమ పథకాల అమలును ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. పదేళ్ల తర్వాత గ్రామ సభలలోనే నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నేరుగా అందిస్తుంది. కాబట్టే గ్రామాల్లో పండుగ వాతావరణంతో పాటు ప్రజలు సంతోషంగా ఉన్నారని మంత్రి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పసుపుల గ్రామంలో నాలుగు నూతన సంక్షేమ పథకాలను ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి, కలెక్టర్ కలిసి హాజరయ్యారు. అంతకుముందు మంత్రి గ్రామంలో పర్యటించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను స్వయంగా మంత్రి ఇల్లు ఇల్లు తిరుగుతూ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ పరిశీలించారు. ఎంపిక కాని లబ్ధిదారులకు మంత్రి స్వయంగా వారి పేరును రాసుకొని, గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అర్హత పత్రాలను అందజేస్తామని లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలను అందజేశారు. పసుపుల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయుచున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని ఈ సందర్భంగా వినిపించారు. అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను, కలెక్టర్, మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను సంవత్సర కాలంలోనే అమలు చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానికి దక్కుతుందని, నిరుపేదలు లేని సమాజాన్ని నిర్మించాలన్న దృఢ సంకల్పంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తున్నట్లు వివరించారు. జిల్లాలోని 20 రెవెన్యూ మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి కొత్తగా ప్రవేశ పెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అర్హత కలిగిన వారు ఏ ఒక్కరూ మినహాయించబడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు ఆస్కారం లేదని ఏ ఒక్కరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని





మంత్రి ప్రజలకు వివరించారు. సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం, ద్వారా ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే సౌకర్యం కల్పిం చిందని, నిరుపేదలకు 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం కల్పించిందని, ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరో సా కింద రెండు విడతల్లో రూ.12వేలు అందించడం జరుగుతుందన్నారు. గత 10 సంవత్సరాల నుంచి రేషన్ కార్డుకు నోచుకుని అనేక కుటుంబాలకు ఈరోజు మంజూరు చేస్తున్నట్లు, ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఈ సందర్భంగా వివరించారు, ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి బాగాలేకున్న ప్రజాసంక్షేమానికై నిరంతరం తపిస్తూ సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల పరంగా ఎన్నో అవరోధాలు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ లతో పాటు అన్ని సంక్షేమ పథకాలను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, కోడేరు తాహసిల్దార్ విజయ్ కుమార్, కోడేరు ఎంపీడీవో శ్రవణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఉప్పునుంతల మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో కలిసి ఆయన ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట ఆర్డీవో మాధవి, తాసిల్దార్ ప్రమీల, ఎంపీడీవో మోహన్ లాల్, ఎస్సై వెంకట్ రెడ్డి, ఏవో రమేష్, ఆయా శాఖల అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రజా పాలనలో పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కులలా మతాలకు పార్టీలకు అతీతంగా అన్ని



సంక్షేమ పథకాలు అందిస్తామని అర్హులైన వారికే మొదటి ప్రాధాన్యత కల్పించి తీరుతామని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మొల్గర గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్క రికి నాలుగు పథకాలైన రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులను ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా ప్రొసీడింగ్స్ పత్రాలు కొత్త రేషన్ కార్డులు 87, ఇందిరమ్మ ఇండ్లు 42, రైతు భరోసా 378, రైతు ఆత్మీయ భరోసా 21 ప్రొసీడింగులు అందించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ప్రమీల, ఎంపీడీవో మోహన్ లాల్, డిప్యూటీ ఇరిగేషన్ ఈఈ చందు నాయక్, డీఈ మొల్గర స్పెషల్ ఆఫీసర్ బాలస్వామి, పంచా యతీ కార్యదర్శి, మండల వ్యవసాయ అధికారి రమేష్, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్టనంత రెడ్డి, మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ చైర్మన్ నరసింహారావు, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం అమరగిరి గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు పథకాలకు సంబంధించి పైలెట్ ప్రాజెక్టుగా అమరగిరి గ్రామ పంచాయతీలో లబ్ధిదారులకు నూతన మంజూరు పత్రములు అందజేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మండల ప్రత్యేక అధికారి దివ్య జ్యోతి, ఎంపీడీఓ కే.మనోహర్, తహసిల్దార్ విష్ణువర్ధన్, పంచాయతీ కార్యదర్శి పి.నాగరాజు, ఇతర గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కొల్లాపూర్ మండల ఏఈఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, కొల్లాపూర్ మండల ప్రజా ప్రతినిధులున్నారు.

బిజినేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరేవిధంగా మండలంలోని పైలట్ గ్రామంగా అల్లిపూర్ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు రైతు బీమా పింఛన్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు గురించి ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు వినిపించడం జరిగింది. ఈ గ్రామానికి రేషన్ కార్డు 170 మంజూరు రైతు భరోసా కింద 260 రైతులకు ఇందిరమైనలు 29 ఆత్మీయ భరోసా కింద 8 మంది రైతులకు మంజూరు కావడం జరిగింది. కార్యక్రమంలో మండల



స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి తాసిల్దార్ జనంపల్లి శ్రీరాములు మండల అభివృద్ధి అధికారి జి కథలప్ప డిప్యూటీ ఎమ్మార్వో రవికుమార్ ఎంపి ఓ నరసింహులు ఏవో నీతి గిర్దావరి బాలరాజు ఏపీవో మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు డిసిసి ఉపాధ్యక్షులు ఎండి ముక్తార్ మార్కెట్ డైరెక్టర్ ఎండి నజీర్ మాజీ సర్పంచ్ గంగనమని తిరుపతయ్య రామచందర్ అవంతి శంకర్ సింగిల్ విండో డైరెక్టర్ వెంకటస్వామి పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : ఏంగంపల్లి తండాలో ఆదివారం నాడు లబ్ధిదారులకు తహసిల్దార్ ఎస్.జయంతి రేషన్ కార్డుల పంపిణీ చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ గోపి నాయక్ మాట్లాడుతూ ఇందిరా ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇడ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా ఇలాంటి ఎన్నో పథకాలను ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని ప్రభుత్వం ప్రజలకు అండగా నిష్పక్షపాతంగా అర్హులకు పథకాలను అందిస్తుందని ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని వారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ ఏవో వికాస్ ఏపీవో కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక్కరికి వస్తాయని మండల ప్రత్యేక అధికారి డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు. మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో ఆదివారం మండల ప్రత్యేక అధికారి డీఈఓ రమేష్ కుమార్ అధ్యక్షతన ప్రజాపాలన నాలుగు పథకాల పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవి తాసిల్దార్ రామకృష్ణయ్య డిప్యూటీ తాసిల్దార్ జ్యోతి మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, వివేక్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, షేక్ ముబారక్, దామోదర్ రెడ్డి, చన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, తదితరులు వున్నారు.

తాడూరు : మండలంలోని గుట్టలపల్లి గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను పంపిణీ ఎంపీడీవో ఏ.ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కే.రాజేష్ రెడ్డి పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ ఎంపీడీవో ఏ ఆంజనేయులు, తాసిల్దార్ కిరణ్మయి ,పంచాయతీ కార్యదర్శి, మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.





కందనూలులో మురిసిన మువ్వన్నెల జెండా



నవతెలంగాణ-మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించామని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఉత్సాహ భరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయని తెలిపారు. అద్భుతమైన నృత్య ప్రదర్శన ఇచ్చిన వివిధ పాఠశాలల విద్యార్థులకు జిల్లా ఎస్పీ, కలెక్టర్, బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం అటవీశాఖ, గృహ నిర్మాణ శాఖ, జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష, వైద్యారోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, డీఆర్డీఏ ఉపాధి హామీ పథకం, అగ్ని మాపక శాఖలకు చెందిన శకటాలు సందేశాత్మకంగా ముం దుకు సాగాయి. ఇందులో అటవీ శాఖ శకటానికి ప్రథమ బహుమతి, గృహనిర్మాణ ఇందిరమ్మ ఇళ్ల నమూనా శకటా నికి ద్వితీయ బహుమతి, డీఆర్డీఏ శకటానికి తృతీయ బహు మతి లభించింది. స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యురాలు అంబటి నీలావతిని కలెక్టర్, ఎస్పీ, నాగర్‌కర్నూ ల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డిలు శాలువాతో సత్కరించారు. పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించిన పోలీసు అధికారు లకు పోలీస్ సేవ పథకాలను కలెక్టర్, ఎస్పీలు బహుకరిం చారు.వివిధ శాఖల అభివృద్ధి సూచికలను తెలియజేసే స్టాళ్ల ను వారు పరిశీలించి అభినందించారు. అద్భుతం సందేశా త్మక గీతాలను ఎంపిక చేసిన విద్యాశాఖ అధికారిని ఏ.రమే ష్ కుమార్‌ను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్, ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమొంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ బాదావత్ సంతోష్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఏఓ, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, ప్రజా





ప్రతినిధులు పోలీసు, వివిధ శాఖల జిల్లాస్థాయి ఉన్నతాధికారులు, ప్రజలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : 76వ గణతంత్ర వేడుకలు కల్వకుర్తి నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలపై మూడు రంగుల జెండా ఎగరవేశారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంపై స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్, ఎంపీడీవో, విద్యుత్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంపై ఆయా శాఖల అధికారులు జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులున్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల పరిధిలో వివిధ గ్రామాలలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఎగరవేసి మిఠాయిలు పంచుకున్నారు. కొల్లాపూర్ మండలం, మొల్లచింతలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలు, పండ్లు పాఠశాలలో వితరణ చేసిన తెలంగాణ గిరిజన సంఘం కొల్లాపూర్ పట్టణ అధ్యక్షులు మూడవ తిరుపతి నాయక్, బాలాజీ జ్యువెలర్స్ యజమాని ప్రవీణ్‌లకు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలో, కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకొని మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. తెల్లవారుజామున ఐదున్నర నుంచి ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాల విద్యార్థులు దేశ నాయకుల వేషాధారణతో జాతీయ గీతాలను ఆలపిస్తూ భారతావనికి జైజైలు పలుకుతూ మండల కేంద్రలంలో పురవీధుల గుండా ప్రభాతభేరి నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామకృష్ణయ్య, గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నరేందర్ రెడ్డి, ఎంపీడీవో కార్యలయంలో ఎంపీడీవో, మద్యం గోదాంలో ఇన్చార్జి మేనేజర్ అబ్దుల్ వాసిఫ్, సింగిల్ విండో కార్యాలయంలో ఉపాధ్యక్షుడు రాందేవ్ రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు.

బిజినేపల్లి : మండలంలోని వివిధ గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహ



సీల్దార్, ఎంపీడీవో, అగ్రికల్చర్, పశువుల ఆస్పత్రి, వెలుగు ఆఫీస్, సింగిల్ విండో ఆఫీసు వివిధ ఆఫీసులలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ జనంపల్లి శ్రీరాములు, ఎంపీడీవో జీ.కతలప్ప, ఏవో నీతి, డాక్టర్ జి.జీవిత, ఏపీఎం రజిత, ఏపీవో మల్లికార్జున్, ఎంపీఓ నరసింహులు, కాంగ్రెస్ నాయకులు మిద్దె రాములు, గంగన్న, తిరుపతయ్య, మిద్ది సూరి తదితరులున్నారు.

వంగూరు : మండల కేంద్రంతో పాటు 27 గ్రామ పంచాయతీలతో పాటు వివిధ కుల సంఘాలు, ప్రజా సంఘాల, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర జెండా వేడుకలు నిర్వహించినట్లు తహసిల్దార్ మురళీ మోహన్, ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. పాఠశాలలో చిన్నారులచే వివిధ అలంకరణలు నృత్యాలు వ్యాసరచన పోటీలు చేపట్టారన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ మెంబర్ సభ్యులు కేవీయన్.రెడ్డి, కల్వకుర్తి వైస్ చైర్మన్ పండిత్ రావు, మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ గఫూర్, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల, ప్రజా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రైవేట్ పాఠశాలల్లో 76వ గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జీ.కే.మోహన్, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయకుమార్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సతీష్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ బుదుగు శ్రీనివాసులు, బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ అంకుల్, ఎమ్మార్సీ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాగేంద్రం, లిటిల్ బర్డ్స్ స్కూల్‌లో కరస్పాండెంట్ రఘుపతి రెడ్డి, కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ప్రిన్సిపాల్ లత, గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగ శేషయ్యలు జాతీయ జెండాను ఎగరవేశారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో, గ్రామపంచాయతీ కార్యాలయాల్లోనూ, ప్రవేట్





స్కూల్లోనూ, మండల పరిధిలోని కొత్తపేట సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కట్ట రాజేందర్ గౌడ్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఇందులో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎస్.జయంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆ గ్రామాలలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో శోభారాణి, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ ఉడుతల భాస్కరరావు, బీసీ వసతి గృహంలో వార్డెన్ రామకృష్ణ, సర్కిల్ కార్యాలయంలో సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కురుమూర్తి, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం రాములు, విద్యుత్ కార్యాలయంలో ఏఈ సూర్యనారాయణ, పశువైద్య కార్యాలయంలో డాక్టర్ శ్యాంసుందర్, మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ, మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ కార్యదర్శిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు పాల్గొన్నారు.

బల్మూరు : మండలంలోని వివిధ గ్రామాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, యువజన సంఘాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాడూర్ : గణతంత్రం దినోత్సవ వేడుకలు మండలం పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వం ప్రవేట్ పాఠశాల మండలం మహిళా సమాఖ్యలో వేడుకలను నిర్వహించారు. ఆయా సంబంధించిన అధికారులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేసారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జోగులాంబ-గద్వాల
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

ఆదేశిక సూత్రాలను అమలు చేయండి : సీఐటీయూ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర రాష్ట్ర పాలకులకు రాజ్యాంగంపై ఏమాత్రం గౌరవం ఉన్న తక్షణమే ఆదేశిక సూత్రాలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో హమాలీలు, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కార్మికులు ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచి వాటి అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయడం ద్వారా అసమానతలు నిర్మూలనకు కృషి చేయాలన్నారు. నాటి పాలకులు భావించారని అన్నారు సంపద వికేంద్రీకరణ జరగాలని సహజ వనరులు ప్రజలందరికీ సమానంగా అందాలని ఆదాయంలో అసమానతలు తగ్గాలనే ఉద్దేశంతో నాడు ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. కానీ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 సంవత్సరాలైనా ఇప్పటికీ ఆదేశిక సూత్రాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో సంపద కేంద్రీకరణ పెరిగిందని దీనివల్ల ధనవంతులు మరింత ధనవంతులుగా పేదలు మరింత పేదలుగా మారుతున్నారని తెలిపారు.కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ఉద్యోగ భద్రత ఇన్సూరెన్స్ వంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని విమర్శించారు.ఆదేశిక సూత్రాల అమలతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కార్మిక వర్గం తక్షణ కర్తవ్యంగా భావించాలని,రాజ్యాంగ పరిరక్షణకు కార్మిక వర్గం దీర్ఘకాల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్మిక వర్గ హక్కులకు ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా భవిష్యత్ లో జరిగే పోరాటాల్లో కార్మిక వర్గం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాలకృష్ణ రంగన్న ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మురళి ,లక్ష్మన్న కోశాధికారి గోపి, ఉపాధ్యక్షులు లక్ష్మన్న ,ఎలక్ట్రిషన్, హమాలీ రంగాల కార్మికులు మజ్జిగ ఆంజనేయులు, రామకృష్ణ ,నరేష్ ,అశోక్ ,వెంకటేష్, కళ్యాణ్, గజేంద్ర వీరేష్, నరేష్, రామాంజనేయులు, మహేష్ పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

- తహసీల్దార్ మంజుల

నవతెలంగాణ- అలంపూర్



రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని తహసీల్దార్ మంజుల అన్నారు. ఆదివారం అలంపూర్ మండల పరిధిలోని గుందిమల్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించారు. ప్రజాపాలన సభకు ఎంపీడీవో పద్మావతమ్మ, మండల వ్యవసాయ అధికారి నాగార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మంజుల మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయబడతాయని అన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలు అందించేందుకు రూపొందించిన జాబితాలో అర్హులైన అబ్దిదారుల పేర్లు లేకపోతే వారు ప్రభుత్వ పథకాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.వాటిని పరిశీలించి అర్హులైన వారికి పథకాలను కూడా ప్రభుత్వ పథకాలు అమలు చేయబడతాయని అన్నారు. అధికారులు రూపొందించిన జాబితాలో అనర్హుల పేర్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.అనర్హుల పేర్లను జాబితా నుండి తొలగిస్తామని తహసీల్దార్ మంజుల ప్రజలకు వివరించారు.అనంతరం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోరాట యోధుడు మహాజననేత,మందకృష్ణ మాదిగ

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళి

నవతెలంగాణ-ధరూర్

ధరూర్ మండల కేంద్రంలోని ఆదివారం వైఎస్ఆర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భాను సంచారం పేరుస్తూ మందకృష్ణ మాదిగ మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. మంద కృష్ణ మాదిగ. సామాజిక సమస్యలపై నిరంతర పోరాటం చేస్తోన్న యోధుడని గత 3 దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న పోరాటయోధుడికి పద్మశ్రీ పురస్కారం కేంద్రం ప్రకటించడం గొప్ప విషయమని ఎమ్మార్పీఎస్ ధరూరు కే టి దొడ్డి మండలం లో అంబేద్కర్ కు పూలమాల ధరూర్ లో బాణ సంచారం కాల్చారు. ఆదివారం కేటిదొడ్డి మండల కేంద్రంలో,గువ్వలదిన్నెలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన మందకృష్ణ మాదిగ పట్ల సంతోషం ప్రకటిస్తూ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా డివై రామన్న మాట్లాడుతూ మాదిగ మాట్లాడుతూ.. మాదిగల సమస్యలతో పాటు ఇతర ప్రజా సమస్యలపై పోరాటమే అయన్ని పద్మ శ్రీ వరించేలా చేసిందన్నారు. ఎస్సీ కులాల్లో ఎక్కువ రిజర్వేషన్స్ అందులోని ఇతర కులాల వారే అనుభవిస్తున్నారని తెలుసుకొని .. ఎస్సీలను వర్గీకరించాలని గత 3 దశాబ్దాలుగా ఉద్యమాన్ని నడిపిస్తున్న నాయకుడని అంతేకాదు ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య శ్రీ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాల వెనక స్ఫూర్తి కూడా మంద కృష్ణ మాదిగ అని, అప్పట్లో దివ్యాంగులు,గుండె సంబంధిత వ్యాధులతో పోరాడుతున్న చిన్నారుల వైద్య చికిత్స కోసం ఆందోళనలు నిర్వహించి ఈ పథకాలు ప్రభుత్వాలు అమలు చేసేలా చేయడంలో సఫలీకృతుడయ్యారన్నారు. మంద కృష్ణ 1965 జూలై 7న ఉమ్మడి వరంగల్ జిల్లాలో న్యూశాయంపేటలో మంద కొమురయ్య, కొమురమ్మ దంపతులకు జన్మించారని 80వ దశకంలోనే కుల వివక్షపై విద్యార్థి గా ఉన్నపుడే పోరాడారని అంతేకాదు అప్పటి పీపుల్స్ వార్ లో పనిచేసారనీ, ఆ తర్వాత నక్సల్స్ ఉద్యమం నుంచి బయటకు వచ్చి తన తోటి మాదిగ కోసం నడుం బిగించారన్నారు. దళితుల్లో అత్యంత వెనకబడిన కులాలకు న్యాయం చేయాలనే 1994లో ఎమ్మార్పీస్ (మాదిగ రిజర్వేషన్ పోరట సమితి)ని స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్లవీడు దేవదాసు సత్తెన్న దవులన్న నాగన్న శ్రీరాములు సత్తన్న శీను మాసన్న గువ్వలదిన్నె అధ్యక్షులు కె మాషప్ప, ఇర్కిచేడు అధ్యక్షులు లక్ష్మణ్, ఈర్లబండ అధ్యక్షులు హన్మంతు, సీనియర్ నాయకులు మసీద్ తాయప్ప, నక్కాలినర్సింలు,విష్ణు,మల్లేష్, కె నర్సింలు, నర్సింలు, గోపి, వెంకటేష్,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మంజులమ్మ మృతి

నవతెలంగాణ గట్టు

మండల కేంద్రానికి చెందిన హోటల్ మల్లయ్య భార్య మంజులమ్మ శనివారం రాత్రి అనారోగ్యతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హను మంత నాయుడు ఆయనతోపాటు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

విద్యా వాలంటీర్‌కు రూ.10వేలు అందజేత

నవతెలంగాణ గట్టు

మండల పరిధిలోని బల్గెర ఎంపీపీ ఎస్ పాఠశాలలో అత్యధికంగా 250 విద్యార్థులకు గాను కేవలం ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినవతి విద్యార్థులకు ఒక వాలంటీర్ ని నియమించాలని రామకృష్ణ నాయుడుని. అడిగిన వెంటనే సానుకూలంగా స్పందిస్తూ తన సొంత ఖర్చులతో ఒక విద్యా వాలంట నియమించి ప్రతి నెల రూ.10వేలు అందచేశారు నేటికీ 8 నెలలు పూర్తయిన సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు దినావతి అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శాంతి కుమార్ . రామకృష్ణ నాయుడుకి శాల్వాతో కప్పి ఘనంగా సత్కరించారు



మృతుల కుటుంబ సభ్యులను పరామర్శ

నవతెలంగాణ- గట్టు



మండలం బోయలగూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు ఓంకారి తండ్రి పాదాల నర్సింహుడు అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య పార్థివా దేహానికి పూలమాల వేసి కుటుంబసభ్యులను కలిసి పరామర్శించారు.వారితో పాటు: అరగిద్ద బాలకృష్ణ, మధుసూదన్ బాబు,పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి మల్దకల్ మండల్ ప్రెసిడెంట్ జోగులాంబ గద్వాల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్ తిరుమలేష్ బలిగెరా బజారి, ఆంజనేయులు, వీరేష్, జితేందర్ గౌడ్, రాంచేంద్రుడు, రమేష్, తప్పెట్లమోర్ల బజారి,నర్సింహులు, నాగప్ప, భాస్కర్ గౌడ్, ఈ కిష్టప్ప గౌడ్, కటికే రజాక్, తెలుగు వేమారెడ్డి, లింగాపురం నరసింహ గౌడ్, తెలుగు తిమ్మప్ప ఈ రంగన్న గౌడ్, మా లింగప్పల ఆంజనేయులు, వీరేష్, ఈరన్న చిన్న ఉరుకుందు, గోరు తుమ్మల వీరేష్, భాస్కరాచారి హెచ్, ఆనందు, తిమ్మప్ప, చిన్న ఆనందు ముక్కరన్న, రాయప్ప మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం



జోగులాంబ గద్వాలలో..



అలంపూర్‌లో..

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం అట్టహాసంగా జరిగాయి.ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పుర ప్రముఖులను, అధికార,అనధికారులను కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద గొప్ప ప్రజాస్వామ్య దేశంగా రూపుదిద్దుకునేందుకు భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి నేతృత్వంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చి, భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించిందని అన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 1కోటి 71లక్షల 19వేల 995 మంది మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని, 54కోట్ల 79లక్షల 98వేల రూపాయలు లబ్ది పొందారని తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు వైద్య పరిమితి ?5 లక్షల నుంచి ?10 లక్షలుగా పెంచడం జరిగిందన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో ఈ పథకం ద్వారా 6,964 మందికి వైద్య సేవలు అందించడంతో పాటు, 17కోట్ల 12 లక్షల రూపాయలు వ్యయము చేయడము జరిగిందని అన్నారు."రైతు పంట ఋణమాఫీ" పథకాన్ని 18.07.2024న ప్రారంభించి, జోగుళాంబ గద్వాల జిల్లాలో 58,113 మంది రైతుల కోసం ?513 కోట్లు ఋణమాఫీ చేసిందని తెలిపారు. ఈ క్రమంలో 26 జనవరి 2025 నుంచి "రైతు భరోసా" పథకాన్ని అమలు చేయనున్నదని తెలిపారు.అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ఆహుతులను అలరింపజేశారు. ఎద నిండా దేశభక్తి భావాన్ని నింపుకొని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 25.45 కోట్ల రూపాయల బ్యాంకు రుణాల చెక్కును అందజేశారు. తదనంతరం డీఆర్‌డీఏ, వ్యవసాయం, ఆరోగ్యం, ఐసిడీఎస్, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్, విద్యా తదితర వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఐడీఓసీలో పథకావిష్కరణ గావించిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమర యోధులకు ఘనంగా నివాళు అర్పించారు. తర్వాత,విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ నర్సింగరావు పతాకావిష్కరించారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాసరావు, వీరభద్రప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ : 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం అలంపూర్ జూనియర్ సివిల్ కోర్ట్ నందు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను న్యాయమూర్తి మిథున్ తేజ ఎగురవేశారు.తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ రాజయ్య, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో పద్మావతమ్మ పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ వెంకటస్వామి, కార్యాలయాలు, గ్రామపంచాయతీల నందు జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

మాంటిస్సోరి లో : అలంపూర్ పట్టణంలోని పాఠశాల నందు మాంటి స్సోరి పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కేఎస్ వి. రవి ప్రకాష్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను, హక్కులు, బాధ్యతలను విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే దేశభక్తి కలిగి ఉండాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

ఉత్తమ వైద్యులుగా అవార్డు : అలంపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ మహేష్ కు ఉత్తమ వైద్యులుగా వైద్య సేవలు అందిస్తున్నందుకుగాను ఉత్తమ వైద్యుడిగా అవార్డు అందుకున్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ బి.ఎం. సంతోష్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ మహేష్ కు అందజేశారు.

గట్టు : మండల కేంద్రంలోని తహసీసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం వెలుగు కార్యాలయం కేజీబీవీ పాఠశాల గురుకుల పాఠశాల పోలీస్ స్టేషన్ విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ పాఠశాల తోపాటు మండలంలోని ఉన్న గ్రామ పంచాయతీ



గద్వాలలో..

కార్యాలయాలు జిల్లా పరిషత్ పాఠశాల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చెన్నయ్య తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్ ,గట్టు పోలీస్ స్టేషన్లో గట్టు ఎస్ఐకెటి మల్లేష్ పంచాయతీ కార్యాలయం దగ్గర పంచాయతీ కార్యదర్శులు జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్లు వారి వారి హోదా తగ్గట్టు వారి యొక్క కార్యాలయం దగ్గర జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలోని మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

ధరూర్ : 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా లిజెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ. మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 76 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆయా మండల నాయకులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిఆర్ శ్రీధర్ కార్యాలయంలో.. : 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ధరూర్ మండల కేంద్రంలోని డిఆర్ శ్రీధర్ కార్యాలయం నందు డి ఆర్ శ్రీహర్ష ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. డిఆర్ శ్రీధర్ కార్యాలయం నందు పతాక ఆవిష్కరణ కార్యక్రమంను గ్రామ పెద్దలు విజయ్ మోహన్ రెడ్డి పతాకావిష్కరించారు. కార్యక్రమంలో మండల యూత్‌నాయకులు శ్రీ హర్ష శ్రీనివాసరెడ్డి, రాజారెడ్డి, వెంకటేష్ నాయుడు, కురువ కిష్టప్ప రవి, రవి, వెంకటన్న, పాల్గొన్నారు

పదవ బెటాలియన్ లో ..

ఇటిక్యాల : జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలం లో బీచుపల్లి పదవ బెటాలియన్ కమాండెంట్ శ్రీఎస్ వి సాంబయ్య ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కమాండెంట్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమాండెంట్ రిటైర్డ్ అయిన అధికారులు సిబ్బందికి శాలువాలతో సత్కరించారు.కార్యక్ర మంలో పాల్గొన్న వారు అడిషనల్ కమాండెంట్ ఎం జయరాజు అసిస్టెంట్ కమాండెంట్ టీ.పాని , ఆర్ఐ.లు ఆర్‌పి సింగ్ , రాజు , వెంకటేశ్వర్లు , రాజారావు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గట్టు : మండల మండల పరిధిలోని మాచర్ల ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు ఆధ్వర్యంలో చిన్నారులకు దేశీయ నాయకుల వేషధారలతో చిన్నారులకు భరతమాత మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సుభాష్ చంద్రబోస్ జవహర్లాల్ నెహ్రూ చంద్రశేఖర్ ఆజాద్ భగత్ సింగ్ తదితర చిన్నారులకు వేషధారాలతో గ్రామంలోని వాడవాడ తిరిగారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యువకులు తదితరులు పాల్గొన్నారు

ఇటిక్యాల : జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలం లో శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.కార్యక్రమంలో విద్యార్థులు స్వాతంత్ర పోరాట యోధుల వేషధారణలతో నృత్య ప్రదర్శన చేసి అందరిని ఆకట్టుకున్నాయి.అనంతరం చదువులలో, ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. తర్వాత విద్యార్థులకు స్వీట్లు , బిస్కెట్లు పంచిపెట్టి విద్యార్థులందరికీ 76వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి , డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి , ప్రిన్సిపాల్ నందిని కేని, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలో సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆదివారం జిల్లాలోని ధరూర్ మండలంలోని అల్వాల పాడు గ్రామం,కేటీ దొడ్డి మండలంలోని ఉమిత్యాల గ్రామం, గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామాల్లో ప్రజాపాలన నాలుగు సంక్షేమ పథకాలను గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్, ఆయా పథకాల కింద అర్హులైన లబ్దిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. ఈ సంద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల రోజున సంక్షేమ పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని,నిరంతర ప్రక్రియగా ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 రెవెన్యూ మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేశామని కలెక్టర్ తెలిపారు.క్షేత్రస్థాయి పరిశీలన జరిపి అర్హులను గుర్తించిన మీదట ప్రజా పాలన గ్రామ సభలలో పేర్లు చదివి వినిపించి, గ్రామ సభ ఆమోదంతో లబ్దిదారుల తుది జాబితా రూపొందించామని వివరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద మంజూరీలు పొందిన లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలో రేపటి నుండి రూ. 6 వేలు చొప్పున నగదు జమ కానుందని తెలిపారు. రాష్ట్రంలో కూలి గుడిసె లేకుండా చేయాలని ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిందని, ఈ పథకం లబ్దిదారులకు ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ ప్రభుత్వం నాలుగు విడతలలో ఆన్ లైన్ విధానం ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఇదే విధంగా ?12,000 మంజూరు చేస్తున్నట్లు వివరించారు.రేషన్ కార్డుల పంపిణీ విషయంలో, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను సామాజిక-ఆర్థిక సర్వే, మీ సేవా దరఖాస్తులు, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా పొందిన వివరాల ఆధారంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయిలో పారదర్శకతను పాటిస్తుందని తెలిపారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్సు, ?500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందించడం ద్వారా రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమలు అయినట్లు తెలిపారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు పథకాలు అమలవుతున్నాయి, వాటిలో అర్హులైన ప్రతి ఒక్కరికి పత్రములు అందజేయబడతాయని అన్నారు. రేపటి నుండి రైతులకు రైతు భరోసా, ఆత్మీయ భరోసా కింద ?6000 వారి ఖాతాల్లో జమ చేయబడతాయని తెలిపారు. ప్రభుత్వ నమోదు ప్రకారం ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందించబడుతుందని తెలిపారు. రేషన్ ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యములు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చు కోడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నాలుగు పథకాలు రేపటి నుండి అమలులోకి వస్తాయని అన్నారు.ప్రజలు ఎవరు ఇలాంటి అపోహాలు పెట్టుకోకండి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలకు అర్హులైన వారికి అన్ని సంక్షేమ పథకాలను వర్తించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, మండల ప్రత్యేక అధికారులు షకీలా భాను, గోవింద్ నాయక్ , అక్బర్ బాషా, రమేష్ బాబు, ఆయా మండలాల ఎంపీడీఓలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

నవతెలంగాణ గట్టు

మండల పరిధిలోని ఆదివారం మండలంలోని, ఆరగిద్ద గ్రామాల్లో ప్రజాపాలన నాలుగు సంక్షేమ పథకాలను గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్. ఆయా పథకాల కింద అర్హులైన లబ్దిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. ఈ సంద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల రోజున సంక్షేమ పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని,నిరంతర ప్రక్రియగా ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 రెవెన్యూ మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేశామని కలెక్టర్ తెలిపారు.క్షేత్రస్థాయి పరిశీలన జరిపి అర్హులను గుర్తించిన మీదట ప్రజా పాలన గ్రామ సభలలో పేర్లు చదివి వినిపించి, గ్రామ సభ ఆమోదంతో లబ్దిదారుల తుది జాబితా రూపొందించామని వివరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద మంజూరీలు పొందిన లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలో రేపటి నుండి రూ. 6 వేలు చొప్పున నగదు జమ కానుందని తెలిపారు. రాష్ట్రంలో కూలి గుడిసె లేకుండా చేయాలని ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిందని, ఈ పథకం లబ్దిదారులకు ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ ప్రభుత్వం నాలుగు విడతలలో ఆన్ లైన్ విధానం ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఇదే విధంగా ?12,000 మంజూరు చేస్తున్నట్లు వివరించారు.రేషన్ కార్డుల పంపిణీ విషయంలో, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను సామాజిక-ఆర్థిక సర్వే, మీ సేవా దరఖాస్తులు, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా పొందిన వివరాల ఆధారంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయిలో పారదర్శకతను పాటిస్తుందని తెలిపారు గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆరు



గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్సు,500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందించడం ద్వారా రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమలు అయినట్లు తెలిపారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు పథకాలు అమలవుతున్నాయి, వాటిలో అర్హులైన ప్రతి ఒక్కరికి పత్రములు అందజేయబడతాయని అన్నారు. రేపటి నుండి రైతులకు రైతు భరోసా, ఆత్మీయ భరోసా కింద ?6000 వారి ఖాతాల్లో జమ చేయబడతాయని తెలిపారు. ప్రభుత్వ నమోదు ప్రకారం ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందించబడుతుందని తెలిపారు. రేషన్ ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యములు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చు కోడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నాలుగు పథకాలు రేపటి నుండి అమలులోకి వస్తాయని అన్నారు.ప్రజలు ఎవరు ఇలాంటి అపోహాలు పెట్టుకోకండి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలకు అర్హులైన వారికి అన్ని సంక్షేమ పథకాలను వర్తించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, మండల ప్రత్యేక అధికారులు షకీలా భాను, గోవింద్ నాయక్ , అక్బర్ బాషా, రమేష్ బాబు, ఎంపీడీ చెన్నయ్య మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ రెడ్డి గట్టు తిమ్మప్ప మాజీ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ బండారి భాస్కర్ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

జాతీయ జెండాను ఎగిరేసిన స్వీపర్



నవతెలంగాణ-ఊట్కూర్

గణతంత్ర దినోత్సవంలో భాగంగా మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని గ్రంథాలయం దగ్గర జాతీయ జెండాను స్వీపర్ రమేష్ ఆవిష్కరించారు. లైబ్రరీ పోస్ట్ ఖాళీగా ఉండడంతో గ్రంథాలయంలో ఎవరు అధికారులు లేకపోవడంతో జాతీయ జెండాను వేగరేయటంతో చాలా సంతోషకరం గౌరవంగా ఉందని స్వీపర్ రమేష్ నవతెలంగాణ తో మాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేశారు. జాతీయ జెండా ఎగురవేయటం మరువలేనిదన్నారు.

ఉత్తమ పురస్కారం అందుకున్న అధికారులు



నవతెలంగాణ-ఊట్కూర్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాలకు మండల ఎంపీడీవో ధనంజ గౌడ్, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ అభిబ్ ఖాన్, గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ శేఖర్‌కు ఆదివారం కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు తీసుకున్నారు. పత్రాలు తీసుకోవడం పట్ల మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

రెచ్చిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు

- వ్యవసాయ పోలల్లో ఉన్నవే లక్ష్యం
- మండలంలో ఇప్పటివరకు 5 ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ
- ఇంకా ఎన్ని జరగాలంటున్న రైతులు
- భారీ నష్టపోతున్నామని రైతుల ఆవేదన

నవతెలంగాణ-క్రిష్ణా



మండలంలో ట్రాన్స్‌పార్మర్లలోని విలువైన కాపర్ వైర్, ఆయిల్ అపహరించే దొంగగాళ్లు రెచ్చిపోతున్నారు. పొలాల్లో ట్రాన్స్‌పార్మర్లను ధ్వంసం చేస్తూ అందులో ఉన్న కాపర్, ఆయిల్‌ను దొంగలిస్తున్నారు. రైతులు నార్లు పోసుకుని శెనగ, మొక్కజొన్న పంటలు పెట్టుకన్న సమయంలో ట్రాన్స్‌పార్మర్లు చోరీకి గురవుతుండడంతో ఆయా గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం మండలంలోని తంగడిగి శివారులోని చిగనూరు దేవప్ప అనే రైతు పొలంలో 25 హెచ్‌పీ ట్రాన్స్‌పార్మర్‌ను ధ్వంసం చేసి దుండగులు దానిలో ఉన్న విలువైన కాపర్, ఆయిల్ వస్తువులను దొంగలించారు. దీంతో రైతు చేసేదేమీ లేక పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. వ్యవసాయ పొలంలో ట్రాన్స్‌పార్మర్‌ను అమర్చడానికి దాదాపుగా రెండు నుంచి మూడు లక్షల ఖర్చు అవుతుందని, ఈ దొంగతనాలతో రైతులు భారీగా నష్టపోతున్నారని గ్రామ రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో వరుస దొంగతనాలతో రైతులు భయాందోళన చెందుతున్నారని, గతంలోనూ ఇదే విధంగా చోరీలు జరిగినా దొంగలను ఇప్పటి వరకు పట్టు కోలేదని రైతులు అంటున్నారు. మండలంలో దాదాపుగా 5 నుంచి 6 ట్రాన్స్‌పార్మర్లు వరుసగా దొంగతనం జరుగుతున్నాయని, ఇటువంటి దొంగతనాలు ఇంకా ఎన్ని జరిగితే అధికారులు దొంగలను పట్టుకుంటారని రైతులు బాధను వ్యక్తం చేశారు. దొంగలు రోజంతా వ్యవసాయ పొలాల చుట్టూ తిరుగుతూ ట్రాన్స్‌పార్మర్స్‌ను గమనించి రాత్రివేళల్లో దొంగతనాలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. ఇలా దొంగతనాలు జరిగితే తాము వ్యవసాయం చేయడం కష్టమంటున్నారు. లక్షల ఖర్చులు చేసుకొని వరి, వేరుశనగ, మొక్కజొన్న పంటలు వేసిన రైతులు, ట్రాన్స్‌పార్మర్ దొంగతనంతో పంటలకు నీళ్లు లేక ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని, విద్యుత్ శాఖ అధికారులకు తమ బాధను చెప్పుకున్నారు. ఇప్పటికైనా పోలీసులు నిఘాను పెంచి దొంగతనాలను నివారించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై మండల ఎస్సైని వివరణ కోరగా ఈ ఘటనపై కేసు నమోదు కాలేదని కచ్చితంగా మండలంలో నిఘా పెంచి దొంగలను పట్టుకుంటామని చెప్పారు.

ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

- అఖిల భారత ఐక్య రైతు సంఘం

జిల్లా కార్యదర్శి బి.యాదగిరి



నవతెలంగాణ-నారాయణపేట

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక కార్పొరేట్ శక్తుల అనుకూల విధానం పట్ల తీవ్రమైన ఆందోళనతో సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కేఎం) ఆదివారం దేశవ్యాప్తంగా ట్రాక్టర్, ద్విచక్ర వాహన ర్యాలీలు నిర్వహించాలని పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్, నర్సిరెడ్డి చౌరస్తా, పాత బస్టాండ్, చౌక్ బజార్, సుభాష్ రోడ్, మున్సిపల్ పార్క్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ మాట్లాడుతూ దేశంలో కరోనా సమయంలో దేశ ప్రజలంతా అల్లకల్లోలమవుతున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్ల చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిందని, దీనికి వ్యతిరేకంగా దేశంలోని రైతాంగం ఒక వేదిక ఏర్పాటు చేసుకొని ప్రత్యక్షంగా 2020 నవంబర్ 26న చలో ఢిల్లీ కార్యక్రమం తలపెట్టి ప్రపంచమంత కనీవినీ ఎరుగని రీతిలో 13 నెలలపాటు ఉద్యమించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, టియు సిఐ జిల్లా కార్యదర్శి నరసింహ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పట్టణ కార్యదర్శి కె.నారాయణ, కొండ నర్సింలు, హాజీ మలన్, నారాయణ, బాలకృష్ణ సుభాష్, నరసింహులు, వెంకట్రాములు, సాయిలు, రామాంజ నేయులు, అంజి,పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ : నూతన జాతీయ మార్కెట్ వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఏఐయూకేఎస్, టీయూసీఐ, ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్‌లో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు అధ్యక్షత వహించగా ఏఐయుకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.సలీం, సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎస్.కిరణ్, టీయూసీఐ ఉపాధ్యక్షులు భట్టో, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.భాస్కర్ మాట్లాడారు. కార్యక్రమంలో గోపాల్, వెంకటేష్, మల్లేష్, అజయ్, రాకేష్, గణేష్, నర్సమ్మ, లొట్టి గోవిందు, ఎల్లప్ప, కొల్లంపల్లి మల్లేష్, బాలకృష్ణ గౌడ్, బొచ్చు అంజప్ప, తిప్పయ్య, నాగేష్, చిన్న బాలు, బాబు, సంజీవ, తిమ్మప్ప, నరసింహ పాల్గొన్నారు.



పాఠశాలకు భారత రాజ్యాంగం పుస్తకం అందజేత



నవతెలంగాణ-ఊట్కూర్

ప్రాథమిక పాఠశాలకు భారత రాజ్యాంగం పుస్తకం బహుకరించడం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి 76.వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని మొగ్దుంపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల కోసం పాఠశాల ఉపాధ్యాయులకు భారత రాజ్యాంగం పుస్తకాన్ని సహోదమకారుడు కొనింటి, నర్సిములు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో జరిగే జెండా పండుగలో, ర్యాలీలో అంబేద్కర్ పాత్రదారుడుకి. నోటు బుక్స్ ఇచ్చి ర్యాలీ తీస్తున్నారు. నేను చదివిన పాఠశాల నిజమైన భారత రాజ్యాంగం పుస్తకం అదించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, అంగన్వాడీ టీచర్స్, గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

చిట్టచివరి అర్హుని వరకు..

సంక్షేమ పథకాలను అమలు చేస్తాం

- చంద్రవంచలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-నారాయణపేట

రాష్ట్రంలోని నిరుపేదల అభివృద్ధి, సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. 119 నియోజకవర్గాలలో చిట్ట చివరి అర్హుని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతామని సీఎం తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ పథకాలను సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం(నారాయణపేట జిల్లా) కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో ఆదివారం ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా సీఎం కార్యక్రమాన్ని సీఎస్ శాంతకుమారి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రజా పాలన నాలుగు కొత్త పథకాల ప్రారంభోత్సవ సభలో సీఎం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 2022 వరకు రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా కొడంగల్ నియోజకవర్గానికి జరగాల్సిన న్యాయం జరగలేదన్నారు. 2023లో జరిగిన ఎన్నికల్లో కొడంగల్ ప్రాంత కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎంతో కష్టపడి నన్ను(సీఎం) ఎమ్మెల్యే గా ఎన్నుకుంటే సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే,





రాహుల్ గాంధీ నన్ను రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నియమించారని అన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక కొడంగల్‌కు ఎక్కువ సమయం ఇవ్వలేక పోతున్నానని, కానీ 4 కోట్ల రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం శ్రమిస్తూనే కొడంగల్ అభివృద్ధికి పాటు పడుతున్నానని తెలిపారు. నాలుగు కొత్త పథకాలు రాష్ట్రవ్యాప్తంగా కొడంగల్ నియోజకవర్గం నుంచే మొదటగా ప్రారంభం అయ్యాయంటే ఎంతో గౌరవం అన్నారు. భూమికి, విత్తుకు ఎంత అను బంధమో కాంగ్రెస్ కు రైతులకు అంత అనుబంధం ఉందని సీఎం వ్యాఖ్యానించారు. ఆగస్టు 15న 22.50 లక్షల రైతులకు 21వేల కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేశామన్నారు. మొదటి విడత రైతు భరోసాలో భాగంగా దాదాపు 7వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో వేశామని వెల్లడించారు.దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా మొదటి యేడాదిలోనే 55,145 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ తో పాటు 50 లక్షల పేదల ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. గతంలో తమ ప్రభుత్వం ఆడపడుచులకు దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్ ను రు.400 కు ఇస్తే ఎన్డీఏ, కేసీఆర్ ప్రభుత్వం రు.1,200 చేసిందని విమర్శించారు. మళ్ళీ ఇప్పుడు ప్రజా పాలనలో తెలంగాణలో 50 లక్షల కుటుంబాలకు రు.500 లకే మహిళలకు గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని తెలిపారు. దోపిడికి మీలాగా మేం పోటీ పడమని, కష్టాల్లో ప్రజలకు తోడుగా నిలబడే నాయకత్వం మది కోస్గి బస్టాండ్ నిర్మాణానికి తన సొంత స్థలం ఇచ్చానని ముఖ్యమంత్రి తెలిపారు. కొండంగల్ నియోజకవర్గం నుంచి నాలుగు పథకాలు రాష్ట్రానికి అంకితం ఇస్తున్నాం.ప్రతి లబ్ధిదారుడికి మార్చి 31 నాటికి పథకాలన్నీ అమలు అవుతాయి. 22,500 కోట్లతో 4 లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం. వ్యవసాయ యోగ్యమైన భూములకు మార్చి 31 లోపు 10 వేల కోట్లు రైతులకు ఇస్తాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో భాగంగా 10 లక్షల కుటుంబాలకు 6 వేల రూపాయలు అందిస్తాం. పదేళ్లలోపు కొడంగల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుదామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు కొత్త పథకాలను చంద్ర వంచలో ప్రారంభిస్తున్నామన్నారు. ఈ పథకాలు నిరంతర ప్రక్రియ అని, చివరి లబ్ధిదారుల వరకు పథకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, రెవెన్యూ కలెక్టర్ బేన్ షాలమ్, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, రాష్ట్ర సివిల్ కాల్ కార్యదర్శి చౌహన్, అగ్రికల్చర్ ఏడి విజయకుమార్, డిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డిఓ రామచంద్ర, గ్రంథాలయ ఛైర్మన్ వార్ల విజయ కుమార్, డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కోస్గి మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డితో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. పరేడ్ మైదానంలో పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ, హరిత తెలంగాణ, స్వచ్ఛ తెలంగాణ, జల సిరుల తెలంగాణ వైపు కదులుతోందని తెలిపారు.నారాయణపేట చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి చెందిందని, తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు, కార్యక్రమాలను రూపొందిస్తూ అమలు చేస్తోందన్నారు. అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయం సృష్టించేలా మన తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పన, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. నారాయణపేట జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, మనం కలలుగంటున్న బంగారు తెలంగాణ నిర్మాణం దిశగా బలమైన అడుగులు వేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ అధికారి ప్రసాద్ రెడ్డి, ఆర్డిఓ రామచంద్రనాయక్, జిల్లా అదనపు ఎస్పి రియాజ్ హుల్ హక్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, కార్యాలయ అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితమే గణతంత్ర దినోత్సవమని వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలని వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్



ఎస్పీ ఎండి.రియాజ్ హుల్ హక్, డీఎస్పీ ఎన్.లింగయ్య, సీఐలు రామ్‌లాల్, శివ శంకర్, ఆర్ఐ నరసింహ, ఎస్ఐలు హెడ్ క్వార్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం వార్డ్ కమ్యూనిటీ భవనం నందు వార్డ్ కౌన్సిలర్ దొడ్డి వరలక్ష్మి కథలప్ప(కార్తీక్) జాతీయ జెండాను ఆవిష్కరించారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వార్డ్ అధికారి భీమ్‌రావు, ఆర్పి, అంగన్వాడీ టీచర్లకు, ఆయలకు, ఆశ వర్కర్లకు, పారిశుద్ధ కార్మికులకు శాలువలతో సన్మానించారు.

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూర్‌లో ఆదివారం ఎంపీడీవో, తహసిల్దార్, పోలీస్ స్టేషన్, ఎస్సీ హాస్టల్ భవనం, ఐకేపీ కార్యాలయం, గ్రామపంచాయతీ భవనం, పీహెచ్‌సీ పాఠశాలు తదితర ప్రభుత్వ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పంచాయతి కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ, టీచర్స్ వివిధ పార్టీల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు. అలాగే పెద్దపొర్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా వాలెంటీర్స్‌ను నియమించుకోవడానికి రూ.40వేలు ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎంపీటీసీ సభ్యులు శివప్ప, విద్యార్థులకు క్రీడా పోటీల బహుమతులకు సహకరించిన శ్రీనివాస్, బాలస్వామి, బాలు, రాజశేఖర్ గౌడ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగప్ప, అమ్మ



ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్‌లు అనురాధ, శివరాణి, బాయిలు, సీఆర్పీ రాజశేఖర్ గౌడ్, ఉపాధ్యాయులు కృష్ణ, షబానా, అశోక్, కావేరి, నిఖిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఓబ్లాపూర్ గ్రామపంచాయతీ భవనం దగ్గర ఘనంగా ఆదివారం గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, బాలయ్య, కృష్ణయ్య పాఠశాల ఉపాధ్యాయుల బృందం అంగన్వాడీ టీచర్స్ ఉన్నారు.

మరికల్ : మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్ కుమార్, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామ శాఖ గ్రంథాలయ ఆవరణంలో మల్లు, జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కొండన్న, పోలీస్ కార్యాలయంలో ఎస్ఐ రాములు, యువక మండలి కార్యాలయంలో యువక మండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. మండల పరిధిలోని తీలేరు, వెంకటాపూర్, పల్లె గడ్డ, మాధ్వార్, ఎలిగండ్ల, పసుపుల, అప్పంపల్లి, ఇబ్రహీంపట్నం, కన్మనూర్, ఎగ్లాస్పూర్, జిన్నారం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. వివిధ ప్రభుత్వ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విష్ణు, చరణ్ తేజ, కార్యాలయ సిబ్బంది, ఎంపీఓ పావని, సూపరింటెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ నర్సింలు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, యువక మండలి సభ్యులు గ్రామస్తులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హరీష్, గొల్ల కృష్ణయ్య జె.మల్లయ్య, పి.రామకృష్ణ, ఎల్.రాములు, రామకృష్ణారెడ్డి, సీమ గోపాల్,



గ్రామ, మండల నాయకులు, లంబాడి తిరుపతయ్య, వీరభద్ర సంతు, ఎం.వేణు, రాజేష్, మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కే.గోవర్ధన్, అఖిల పక్ష నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

క్రిష్ణా : భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధి 13 గ్రామాల్లో వాడవాడలా పాఠశాలలో, గ్రామపంచాయతీలో, మండల పరిషత్, తహసీల్దార్, పోలీస్ కార్యాలయల వద్ద ఆయా శాఖల అధికారుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో జానయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.వెంకటేష్ ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మక్తల్ : మక్తల్ పట్టణంలోని స్థానిక పరిపాలన కార్యాలయ భవనంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై పతాకావిష్కరణ చేశారు. మంథన్ గోడ్ గ్రామం అంబేద్కర్ చౌరస్తాలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు గువ్వల శివరాజ్ మహారాజ్ జాతీయ జెండాను ఎగరవేశారు. పట్టణంలోని బ్రైట్ స్టార్స్ గ్రామర్ స్కూల్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ చెర్ పర్సన్ గవినోళ్ల రాధా లక్ష్మారెడ్డి, వైస్ ఛైర్మన్ గణేష్ కుమార్, డైరెక్టర్‌లు షాలం శంకర్, లింగం, శ్రీనివాసులు, ఫయాజ్, గరంజిత్ రెడ్డి, టీ.నాగరాజు, బాలప్ప, మహేష్, నాగప్ప, నాయకులు, ఫిజికల్ డైరెక్టర్ శ్యామ్ కుమార్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు దశరథ అడ్వకేట్, మూర్తి, ఆంజనేయులు మహారాజ్, నరసన్న, మల్లేష్, దినేష్, శివాజీ మహారాజ్, స్వామి, చంద్రకాంత్, గువ్వల తిరుపతి, రంజిత్ గౌడ్, మహేష్, నరసింహ, కాశీం, పాఠశాల కరెస్పాండెంట్ బిలాల్ ఉర్ రహ్మాన్ ఖాస్మి, కౌన్సిలర్ షంషుద్దీన్, ప్రిన్సిపాల్ ఖమర్ జహాన్, వైస్ ప్రిన్సిపాల్ మొహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు షఫీ ఉర్ రహ్మాన్, రహ్మాణి, ఖాజీ మొహమ్మద్, షుజా ఉద్దీన్ రహ్మాణి, రహ్మత్ బీ, బషీరా బేగం, ఇర్ఫాన్ బేగం, హఫీజా బేగం, శిరీన్ బేగం, శారద తదితరులు పాల్గొన్నారు.









నాలుగు గ్యారంటీ పథకాలు ప్రొసీడింగ్ పత్రాలు అందజేత



నవతెలంగాణ-మరికల్

ప్రతి మండలంలో ఒక గ్రామం ఎన్నిక చేసిన ఆ గ్రామంలో 4 పథకాలను ప్రొసిడింగ్ పత్రాలు నిరుపేదలకు అందజేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు గణతంత్ర దినోత్సవం నాడు మరికల్ మండల పరిధిలోని పల్లె గడ్డ గ్రామంలో పేదలకు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు, కొత్త రేషన్ కార్డులు, నాలుగు పథకాలు ఆదివారం పల్లె గడ్డలో ప్రొసిడింగ్ ఇచ్చారు. రైతు భరోసా పదిమంది లబ్ధిదారులకు, ఆత్మీయ భరోసా 5మంది లబ్ధిదారులకు, ఇందిరమ్మ ఇండ్లు 10 మంది లబ్ధిదారులకు, కొత్త రేషన్ కార్డులు 23 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్ రహ్మాన్, వ్యవసాయ ఏఈఓ పరశురాం, జడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, రెవెన్యూ శాఖ ఆర్ఐ సుధాకర్ రెడ్డి, పల్లెగడ్డ గ్రామపంచాయతీ సెక్రెటరీ శిల్ప, మరికల్ గ్రామపంచాయతీ సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో కొండన్న, ఏపీవో పావని, ఏఎస్ఐ ఎల్లయ్య, వివిధ శాఖల అధికారులు, పల్లె గడ్డ, గ్రామ నాయకులు రాయడు, శ్రీరాములు, గుర్రాల చిన్న రాములు, కాటేకొండ రాములు, మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్, ఎల్ రాములు, కాటేకొండ ఆంజనేయులు, జె.మల్లయ్య, జి.గోవర్ధన్, జంగిడి శ్రీనివాస్, జింగిడి ఆంజనేయులు, పి.రామకృష్ణ, బి.వెంకటేష్, గ్రామస్తులు మండల, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఊట్కూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండల పరిధిలోని కొల్లూర్ గ్రామంలో మండల ప్రత్యేక అధికారి ఉమాపతి, ఎంపీడీవో ధనంజయ గౌడ్ తదితర అధికారుల చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా నాలుగు పథకాల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, మండల పరిషత్ కార్యాలయం అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రిష్ణా : మండల పరిధిలోని ఆలంపల్లి గ్రామంలో



ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలను ఎంపీడీవో జానయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మండలంలో ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని పూర్తిగా నాలుగు పథకాలను అమలు చేసి ప్రొసీడింగ్లను పంపిణీ చేయాలని ఆదేశించడంతో అధికారులు ఆ గ్రామంలో ప్రజా పాలనను ఏర్పాటు చేసి అరులైన లబ్ధిదారులకు 4 పథకాల ప్రొసీటింగ్లను అందజేశారు. కార్యక్రమంలో మండల ఏవో సుదర్శన్ గౌడ్, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భగత్ సింగ్, ఏఈఓ అభిలాష్, నాయకులు రాజప్ప గౌడ, పల్లె సురేష్, కావలి శంకరప్ప, మారెప్ప, గౌరప్ప, సకిరప్ప, ఖతల్ హుస్సేన్, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
ఉమ్మడి మహబూబ్‌నగర్
సోమవారం | జనవరి 27.2025 | www.navatelangana.com

రెపరెప లాడిన జాతీయ జెండా



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయాల్లో, వివిధ పార్టీల నాయకుల ఆద్వర్యంలో, యువజన సంఘాల ఆద్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, యువజన సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

ఆకుల సిద్ధప్పకు ఉత్తమ కానిస్టేబుల్ అవార్డు



నవతెలంగాణ నవాబ్ పేట

మండల పరిధిలోని చౌడూరు గ్రామానికి చెందిన ఆకుల సిద్ధప్ప షాద్ నగర్ ఆర్టీసీలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారు 76వ,గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన విధి నిర్వహణలో తాను కనబరిచిన ప్రతిభకు గుర్తింపుగా ఉత్తమ కానిస్టేబుల్ అవా ర్డును టీజీ ఆర్టీసీ రీజనల్ మేనేజర్(ఆర్ఎం)సంతోష్ కుమా ర్ ఆకుల సిద్ధప్పకు అవార్డు ప్రధానవసం చేయడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం,డిఎం ,ఆర్టీసీ అధికారులు, విజిలెన్స్ డిపార్ట్మెంట్ సిఐ,ఎస్సై కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

ఆభయుడి సన్నిధిలో పార్లమెంట్ ఇంచార్జీ మధుసూధన్ రెడ్డి..



నవతెలంగాణ -ఊరుకొండ

నాగర్ కర్నూల్ పార్లమెంటు ఇంచార్జీ ఏలుగొండ మధుసూధన్ రెడ్డి సతీసమేతంగా శ్రీపబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ పబ్బతి అంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు ఇంచార్జీ ఏలుగొండ మధుసూధన్ రెడ్డి దంపతులు, కరుణాకర్ రెడ్డి దంపతులు, మధుకర్ రెడ్డి దంపతులు దేవాలయ కమిటీ చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డితో కలిసి స్వామీ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలోదేవాలయ సిబ్బంది, అర్చకులు, పాల్గొన్నారు.

జయరాం నాయక్ కు ఉత్తమ ప్రతిభ పురస్కారం



నవతెలంగాణ నవాబ్‌పేట..

మండల ఎంపీడీవో జయరాం నాయక్ కు తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు అని ఎలాంటి అవాంతరాలు లేకుండా విధులను హాజరయ్యారు అని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి చేతులమీదుగా ఉత్తమ ప్రతిభ పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ప్రతిభను గుర్తించి పురస్కారం లభించడం ఆనందంగా ఉందని తెలిపారు.తన సేవలను మరింత ధైర్యంగా కొనసాగిస్తూ విధినిర్వహణలో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విధులను సక్రమంగా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

కేటీఆర్‌కు జైలు బయం పట్టుకుంది

- కేసులకు బయపడం అంటూనే సుప్రీకోర్టు గడప దొక్కిన కేటీఆర్
- అద్దే ఇంట్లో ఉన్న నీకు ఫామ్ హౌజ్‌లు ఎక్కడివి
- మతి బ్రమించి మాట్లాడుతున్న మాజీ మంత్రి
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దేవని సతీష్‌మాదిగ



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఫార్ములా ఈ రేస్ కార్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు జైలు బయం పట్టుకున్నదని, జైలుకు బయపడం అంటూనే కేసుల నుండి తప్పించుకోవడానికి సుప్రీం కోర్టుకు వెళ్లడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవనియ సతీష్ మాదిగ అన్నారు. మాట్లాడుతున్న కేటీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో అద్దె ఇంట్లో ఉంటున్న కేటీఆర్‌కు వందల ఎకరాల ఫామ్ హౌజ్‌లు ఎక్కడి నుండి వచ్చాయని ఆయన ప్రశ్నించారు.ఫార్ములా ఈ రేస్ కార్ కేసు సందర్భంగా కేటీఆర్‌పై ఆయన విమర్శల దాడి చేశారు.నవతెలంగాణతో ఆయన అనేక అంశాలు మాట్లాడారు. ఆయన మాటల్లోనే... రూ. 55 అవినీతి ఒక అవినీతా దీనికి ఏసీబి కోర్టులలోకి వెల్లాలా అంటూ... మట్లాడుతున్నా... మంత్రి వర్గ తీర్మాణం లేకుండా అనుమతులు ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ పాత కాలంలో రాజుల తీరు నియంతలా మాట్లాడటం భావ్యం కాదన్నారు. ప్రజల సొమ్ము పది రూపాయలు అయినా జవాబుదారి తనం ఉండాలని ఆయన సూచించారు.మనం రాజరికంలో లేము రాజ్యాంగం ప్రకారం పాలించుకుంటున్నాం. మాజీ సీఎం కుమారుడు మాజీ మంత్రి మాటలు చూస్తే... మతి బ్రమించినట్లుగా ఉందని ఆయన విమర్శలు చేశారు. లొటపీసు కేసులు అంటూ రాజ్యాంగాన్ని పరిహాసరించారు. ఇది అప్రజాస్వామికం. పల్లె నుండి పేదలు పట్నం వచ్చినట్లుగా కేటీఆర్ అమెరికా వెల్లి నెలకు 4 లక్షల వేతనం తీసుకున్నా నీకు 55 కోట్ల విలువ తెలియడం లేదా అని ప్రశ్నించారు. చెల్లెలు కవిత సైతం నెల జీతం మీద ఆధార పడి బతికిన సంగతి మరినట్లు ఉన్నారని ఆయన మండి పడ్డారు. ప్రజల ఆస్తి దుర్వినియోగం చేస్తే చట్టం తన పని తాను చేసుకు పోతుందన్న విషయం కేటీఆర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. నీళ్లలో ఉన్న చేప నీళ్లను మింగలేదని వాదిస్తున్న కేటీఆర్‌ను విచారణ చేస్తేనే కదా అసలు విషయం బయటకు వస్తుందని హెచ్చరించారు. జైలు కెళితే పుస్తకాలు చదువుతా యోగా చేస్తానన్న కేటీఆర్ కేసులు అంటే ఎందుకు బయపడుతున్నారో చెప్పాలన్నారు. అవినీతిలో కూరుక పోయిన నిన్ను అరెస్టు చేస్తే రాష్ట్రం ఎందుకు అగ్ని గుండంగా మారుతుందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ చేసిన నిర్వాకం వల్ల రాష్ట్రంలో వచ్చిన ఆదాయంలో సగం జీతాలకు మరో సగం వడ్డీలకు పోతుంటే తంటాలు పడి రాష్ట్ర పాలన గాడిలో పెడుతున్న సీఎం రేవంత్‌పై అవాక్కులు చవాక్కులు పేల్చడం మానుకోవాలని హెచ్చరించారు.పనిమనిషి పందిరేస్తే.. కుక్క తోక తగిలి కూలి పోయినట్లుగా మాజీ సీఎం కేసీఆర్ నిర్మాణాలు ఉన్నాయని ఆయన విరుచుక పడ్డారు. రాజ్యాంగం అంటే నచ్చని కేటీఆర్ అంబేద్కర్‌ను తులనాడిన అమిత్‌షాను ఎందుకు నిలదీయలేదన్నారు. దేవుడి గుడిని కాపాడుకోలేక నానా యాతనలు పడుతుంటే రాజ్యాంగమే గుడిని కట్టేలా తీర్పు వచ్చిన విషయం బీజేపీ నాయకులు మరిచి పోయారని గుర్తు చేశారు.ఇప్పటికైనా బీజేపీ నాయకులు మనుధర్మ శాస్త్రాన్ని పట్టించడం మాని రాజ్యాంగం కల్పించిన హక్కులను పేదలకు దక్కేలా చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు.

మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామస్తుల హర్షం



నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి చంద్ర బండ తండా ఎంపిక చేసినందుకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ మాజీ సర్పంచ్ రామ్ లాల్ నాయక్, శంకర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల పరిధిలోని చంద్రబండ తండాలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, డి ఆర్ డి ఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా గ్రామ ప్రజలకు చూపించారు. అనంతరం డి ఆర్ డి ఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ పేదరికమే ప్రామాణికంగా నిరుపేదలను గుర్తించి ప్రొసీడింగ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్డిఓ రాజేశ్వరి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలనలో అర్హులైన పేదవారికి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని వారు అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్ర ప్రజలు నష్టపోయారని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య, మాజీ ఎంపిటిసి దండు నరసింహ, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగపూర్ విష్ణు, పెద్దకొత్తపల్లి మండలం తాసిల్దార్ జెకే మోహన్, డిప్యూటీ తాసిల్దార్ రమేష్ నాయక్, మండల అగ్రికల్చర్ అధికారి శిరీష, సింగిల్ విండో మాజీ చైర్మన్ ప్రస్తుత సింగల్ విండో డైరెక్టర్ డి బాలస్వామి, గంటరావుపల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య వెన్న చర్ల గ్రామ ఎంపీటీసీ డి రవికుమార్, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి గౌడ్, నక్కలపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్, పెదవతపల్లి మండల గిరిధావర్లు వెంకటేశు, శివకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, సెక్రటరీలు, ఎంపీ ఓ లింగయ్యలు,గ్రామ నాయకులు శంకర్ నాయక్, మాజీ ఉప సర్పంచ్,ప్రజలు,తదితరులు పాల్గొ నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత



నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

మండల పరిధిలోని పెద్ద కార్పముల గ్రామస్త్రలోని పాఠశాలలో 2001-2002 బ్యాచ్ లొ ఎస్ఎస్సి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి పాఠశాలకు 50000 విలువగల అంప్లిఫ్లయార్, సౌండ్ బాక్స్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందజేశారు. తాము చదువుకున్న పాఠశాలకు తోచిన విధంగా సహాయం అందించినందుకు పాఠశాల ఉపాధ్యాయులు, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులు మెరుగు రాజు, ఎండీ ఖాసీం, డాక్టర్ మధు, శివాజీ, నాగరాజు, అజీజ్, కనక చారి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు : అదనపు కలెక్టర్

నవతెలంగాణ - ఊరుకొండ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో మంజూరు చేసిన ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ అందుతాయని అదనపు కలెక్టర్ దేవసహాయం(స్థానిక సంస్థలు) అన్నారు. ఆదివారం ఊరుకొండ మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో ప్రజా పాలన 4 సంక్షేమ పథకాలను అమలు చేయుటకు లాంచనంగా ఎంపిక చేసిన నర్సంపల్లి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరు లబ్ధిదారులకు మున్ముందు రోజుల్లో కూడా అందిస్తామని తెలిపారు. నర్సంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 10 మందికి, రైతు భరోసా క్రింద 262 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 19 మందికి, రేషన్ కార్డులు 59 మందికి మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంతోష్ రావ్, తహసీల్దార్ రాంకోటి, ఎంపీడీవో ఈ.కృష్ణయ్య, వ్యవసాయ అధికారిని కుమారి దీప్తి, ఎస్ఐ వీరబాబు, ఎంపీఓ లక్ష్మణ్, ఏపీవో నర్సింహా, ఏపీఎం సంతోష్, డిప్యూటీ తహసీల్దార్ శీనయ్య, ఆర్ఐ రాఘవేందర్, సూపరింటెండెంట్ లక్ష్మమ్మ, వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ అరుణ, రేణుక, ఏఈవోలు మంజుల, సాయిరూప, ఇబ్రహీం, ముస్తఫా, మహేష్, హరికృష్ణ, రాంచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు భారతమ్మ, పోలీస్ సిబ్బంది, నర్సంపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు, గ్రామస్తులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.